






# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

మంగళవారం 27 జనవరి 2026 - పేజీలు 15
















# అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ

2లో

## అభివృద్ధిలో దూసుకుపోతున్నాం

- ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవఓ వేడుకలు
- పక్కా ప్రాణాళిక, సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం - గుంటూరు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా
- వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు







**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతిపిత మహాత్మా గాంధీకి, అమరవీరులైన అనేకమంది మహనీయులకు ఈ సందర్భంగా నా వినమ్ర జోహార్లు. మన గుంటూరు జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపూర్వ త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవి. ఎందరో మహనీయులు,

2లో

## పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కలెక్టరేట్ పరిధిలోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా పల్నాడు జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం పోలీసు, ఎన్సీసీ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎస్పీ బి. కృష్ణారావుతో కలిసి ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్స్ చుట్టూ తిరుగుతూ ఆహ్వానితులకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వివరాలను



2లో

# అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

(గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3 వ బెటాలియన్ ఎం. శివరామకృష్ణ లు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా







ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

### ఆకట్టుకున్న అలంకృత శకటాలు..

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం తో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి, స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికతతో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, మౌలిక వసతులు, పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) శక్తి, ఇంధనం, నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత, చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ర, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్టీజీఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మొదటి పేజీ తరువాయి

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా జూన్ 15 నుంచి ఇప్పటి వరకు 42,575 ఫిర్యాదులు స్వీకరించగా 39,742 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. వ్యవసాయ శాఖ ద్వారా 'అన్నదాత సుఖీభవ' పి.ఎం. కిసాన్ పథకాల క్రింద 10,63,629 మంది రైతులకు రూ.140.24 కోట్ల పెట్టుబడి సాయం అందించబడినది. రైతు సేవ కేంద్రాల ద్వారా 48,289 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేయడం జరిగినది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఈ - నామ్ ద్వారా 3.76 లక్షల క్వింటాళ్ల పంట విక్రయాలు జరిగినవి. పశు సంవర్ధక శాఖ ద్వారా 1,044 మంది రైతులకు రూ.20.88 కోట్ల పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు మంజూరు చేయబడినవి.



◆ మత్స్యశాఖ ద్వారా చేప పిల్లల విడుదలను 13.5 లక్షల నుంచి 16.68 లక్షలకు పెంచడం జరిగినది. జిల్లా లీడ్ బ్యాంకు ద్వారా జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ.31,729 కోట్ల లక్ష్యానికి గాను, 31 డిసెంబర్ 2025 నాటికి రూ.25,604 కోట్ల రుణాలు (81శాతం) మంజూరు చేయడం జరిగినది.

◆ పౌర సరఫరాల శాఖ ద్వారా దీపం2 పథకం క్రింద ఏప్రిల్‌జూలై 2025 రెండవ బ్లాక్ పీరియడ్‌లో గుంటూరు జిల్లాలో 3,98,512 గ్యాస్ వినియోగదారులకు సిలిండర్లు పంపిణీ చేసి, 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలలో రూ.33.5 కోట్ల సబ్సిడీ జమ చేశాం. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఎన్ సి డి 4.0 సర్వేలో 2.60 లక్షల మందికి కాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం ద్వారా 1.42 లక్షల మందికి శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగినది.

◆ ప్రజా ఆరోగ్య శాఖ ద్వారా అమృత్ 2.0,యు ఐడి ఏఫ్ పథకాల కింద గుంటూరు, తెనాలి, పొన్నూరు, మంగళగిరి పట్టణాల్లో మంచినీటి సరఫరా కోసం రూ.939 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభ దశలో ఉన్నవి.మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 1480 అంగన్వాడీలలో ప్రతి నెల రూ 3.48 కోట్ల పోషకాహారం అందిస్తున్నారు.విద్యాశాఖ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం,మెగా డీఎస్సీ ద్వారా 1143 మంది ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి. పీఎం శ్రీ పథకం ద్వారా 976 పాఠశాలలకు గాను 12 విభాగాలలో 115 సబ్-కాంపొనెంట్ల ద్వారా వివిధ రకాల మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.168.89 కోట్లు ఆమోదం ఇవ్వడం జరిగినది.



◆ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 క్రింద ఈ జిల్లాలో 4,307 ఇళ్లు లేని కుటుంబాలను గుర్తించి, వాటిలో 1,898 ఇళ్లు మంజూరు చేసి, ప్రతి ఇంటికి రూ.2.50 లక్షలు కేటాయించడం జరిగినది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జాతీయ సరస్ మేళా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు జాతీయ స్థాయి మార్కెట్ లభించి సుమారుగా రూ.25 కోట్లకు పైగా విక్రయాలు జరిగాయి. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో గుంటూరు జిల్లాలో ఉపాధి శ్రామికులకు 20 లక్షల పని దినాల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు 17.61 లక్షల పనిదినాలు కల్పించడం జరిగినది. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుత జనాభాకు అవసరమైన 72 ఎం ఎల్ డితో సమగ్ర త్రాగునీటి సరఫరా కోసం రూ.393.74 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమం చేపట్టబడినది. విద్యుత్ శాఖ ద్వారా 19,415 వ్యవసాయ పంపు సెట్లకు రూ.47.56 కోట్లు సబ్సిడీతో 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతూ, ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంలో 87,742 వినియోగదారులు రిజిస్టర్ అయి, 6,167 వినియోగదారులు 22,004 కె డబ్ల్యూ పి సామర్థ్య గ్రిడ్‌కి అనుసంధానమయ్యారు.జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ఎం ఎస్ ఎం ఈ లు ఏర్పాటు ద్వారా రూ.702 కోట్లు పెట్టుబడి రావడం జరిగింది.

◆ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 33 సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 2,533 విద్యార్థులకు ప్రవేశాలు కల్పించగా, 24 వసతి గృహాల మరమ్మత్తులకు రూ.413.18 లక్షలు ఖర్చు చేయడం జరిగినది.రవాణా శాఖ ద్వారా ఈ వార్షిక లక్ష్యం రూ.328.74 కోట్లు కాగా రూ.198.53 కోట్లు సాధించడం జరిగినది. ఆటో డ్రైవర్ సేవ పథకంలో 13,193 లబ్దిదారులకు రూ.19.79 కోట్లు వారి వారి అకౌంట్లలో జమ చేయడం జరిగినది.ఏపీ ఎస్ అర్టీసీ "స్త్రీ శక్తి" పథకం ద్వారా 18.01.2026 నాటికి 291 బస్సులలో సుమారు 1.56 కోట్ల మహిళా ప్రయాణీకులు ఉచిత రవాణా పొందగా, రూ.51.45 కోట్లు ప్రభుత్వశీ రాయితీగా చెల్లించబడినది. సర్వే శాఖ ద్వారా గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 86 గ్రామాలలో రీసర్వే పూర్తిచేయడం జరిగినది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,234.73 కోట్లు ఆదాయం సమకూరినది.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజాప్రతినిధులు, న్యాయసేవలందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తికి, జిల్లా అధికార యంత్రాంగం, మీడియా మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గల్లా మాధవి, డా.బూర్ల రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా అటవీ అధికారి హిమ శైలజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు ఇతర జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి

శాఖల వారీగా వివరించారు. వేడుకల్లో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం ప్రత్యేకంగా ఆహ్వానిం చిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు సయ్యద్ జీనత్ బేగం, ఎం. వీరమ్మ (వీరమాత), పి. సావిత్రి రెడ్డి, డి. రామకృష్ణారెడ్డి లను జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. వివిధ శాఖల శకటాల ప్రదర్శ నను జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, డ్వామా, ఏపీఎస్ ఆర్టీసీ, గ్రామీణాభివృద్ధి, విద్య, పంచాయతీ రాజ్, పౌర సరఫరాలు, మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమం, గృహ నిర్మాణ సంస్థ, వైద్య & ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, అటవీ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శకటాల ప్రదర్శనలో డీఆర్డీఏ మొదటి బహుమతి, ఉద్యాన శాఖ ద్వితీయ బహుమతి, పంచాయతీరాజ్ & రూరల్ డెవలప్‌మెంట్ శాఖ తృతీయ బహుమతు లు సాధించాయి. దేశభక్తి గీతాలకు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ సాంస్కృ తిక ప్రదర్శనలు, ఉత్తమ శకటాలు, ఉత్తమ స్టాళ్లు, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 203 మంది ఉద్యోగులు, ఎన్జీవో సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. చివరిగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఐసీడీఎస్, గ్రామీణ నీటి సరఫరా, ఎల్డీఎం, ప్రకృతి వ్యవసాయం, అటవీ శాఖ, రహదారి భద్రత, అగ్నిమాపకం, మత్స్య, విద్యుత్, పశు సంవర్ధక శాఖలు స్టాళ్లు ఏర్పాటు చేశాయి. స్టాళ్ల విభాగంలో ప్రకృతి వ్యవసాయ శాఖ మొదటి బహుమతి, పశు సంవర్ధక శాఖ ద్వితీయ బహుమతి, అగ్ని మాపక శాఖ తృతీయ బహుమతి సాధిం చాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో నరసరావు పేట గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, వినుకొండ గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా ప్రథమ బహుమతి పొందారు. నరసరావుపేట సెయింట్ జోసెఫ్ హై స్కూల్, శంకరభారతీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలు సంయుక్తంగా ద్వితీయ బహుమతి, నరసరావుపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీలు సంయుక్తంగా తృతీయ బహుమతులు పొందాయి. చివరగా జాతీయ గీతంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి. ఈ ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు దక్కిన గౌరవం.. పురస్కారం

– గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డుల అందుకున్న సిఐ కిరణ్,తహసిల్దార్ నగేష్ తదితరులు





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఉత్తమ సేవలు అందించినందుకు గాను నియోజకవర్గంలో పలువురు అధికారులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఎస్పీ, బి. కృష్ణారావు లు పురస్కారాన్ని, ప్రశంసా పత్రాలను అందించారు. సత్తెనపల్లి రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్, ముప్పాళ్ళ తహసిల్దార్ నగేష్, సత్తెనపల్లి డిప్యూటీ తహసిల్దార్ నేలటూరి రవికుమార్, డిప్యూటీ సర్వేయర్ విజయ్ కుమార్, కార్యాలయ సభార్డినేట్ మొఘల్ సుభాని, పట్టణ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ సుబ్బారావు, ముప్పాళ్ల హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, సత్తెనపల్లి పీఎస్ లు శివప్రకాష్,మణి కృష్ణ తదితరులు పురస్కారాన్ని,,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులను సిబ్బంది సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# గీతమ్స్‌లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని సిద్ధార్థ నగర్ లో గీతమ్స్ హైస్కూల్ నందు 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటాము. ఎందుకంటే బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశం, 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం పొందింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీ నుండి ప్రతీ సంవత్సరం మనం గుర్తు చేసుకుంటూ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అనంతరం చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో అలరించారు. దేశభక్తిని చాటే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో గీతమ్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మాచర్ల మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం మాచర్ల లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు దేశ ఐక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల ప్రాధాన్యతపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మదీన్, వినోద్ కుమార్, లాల కృష్ణ గౌడ్, షేక్ ఫారూక్, మూరబోయిన శ్రీహరి, సాయి, నరసింహ, రంగా, సాగర్, శివ తదితరులు పాల్గొని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ వేడుకలు ఉత్సాహంగా, దేశభక్తి నినాదాలతో సందడిగా కొనసాగాయి.





# సీఐలు సాంబశివరావు, మల్లికార్జునరావులకు ప్రతిభా పురస్కారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వన్ టౌన్ సీఐ మల్లిఖార్జునరావు, త్రీ టౌన్ సీఐ సాంబశివరావు గుంటూరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డుతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సీఐలు మల్లికార్జునరావు, సాంబశివరావులను పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

# ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్: పతకాల పంట పండించిన 'యూనివర్సల్'.. స్టేట్ లెవల్‌కు ఎంపిక

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 28వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో యూనివర్సల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మకమైన 'ఓవరాల్ ఛాంపియన్‌షిప్ స్పోర్ట్స్ ట్రోఫీ' ని సొంతం చేసుకున్నారు. విజేతలు ఇండివిడ్యుల్ ఛాంపియన్: హరి వర్ధన్ 3వ సంవత్సరం, డిప్లమో మెకానికల్. రన్నింగ్ 4×100, 4×400 రిలే పరుగులో మొదటి స్థానం 100మీ, 200మీ పరుగులో రెండవ స్థానం.త్రో ఈవెంట్స్ జావలిన్ త్రో 1వ, 2వ స్థానాలు, డిస్కస్ త్రో 1వ స్థానం, షాట్ పుట్ 1వ, 2వ స్థానాలు. బ్యాడ్మింటన్ సింగిల్స్ మరియు డబుల్స్‌లో రెండవ స్థానల్లో నిలిచారు. ఈ సందర్భంగా కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి గారు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ కళాశాలకు పేరు తెస్తున్న విద్యార్థులను, ముఖ్యంగా హరి వర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రీజనల్ లెవెల్ విజేతలు జనవరి 28, 29, 30 తేదీల్లో తిరుపతిలో జరిగే స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కోటిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు శారీరక దారుఢ్యం కోసం క్రీడల్లో పాల్గొనాలని, కళాశాలకు మరిన్ని మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో డిప్లమో ప్రిన్సిపల్ ఎం. జయరామి రెడ్డి, ఫిజికల్ డైరెక్టరు సతీష్ మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# టెన్త్ విద్యార్థులకు 'విజయం' మీ చేతిలో.. ఉచితంగా మోడల్ పేపర్స్ పంపిణీ!

ఎన్ఆర్ఐ కాలేజీ, రోటరీ క్లబ్ అద్భుత ప్రోత్సాహం - 300 మంది విద్యార్థులకు లబ్ది

**మేడికొండూరు:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల మరియు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ సంయుక్తంగా గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాయి. మేడికొండూరు, పేరేచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకులు రూపొందించిన మోడల్ ప్రశ్నపత్రాలు, జవాబులతో కూడిన మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా యోగా, ధ్యానం మరియు శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. మానసిక ప్రశాంతతతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని పలు టెక్నిక్స్ వివరించారు. ఈ మోడల్ పేపర్స్ విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, మంచి మార్కులు సాధించడానికి దోహదపడతాయని ఎం.ఈ.ఓ వి. నాగేశ్వరరావు తెలిపారు. అధ్యాపకులు కొండవీటి శ్రీనివాసరావు పరీక్షలు రాసేటప్పుడు పాటించాల్సిన మెలకువలను వివరించారు.

# మత్తులో చిత్తు కావద్దు.. లక్ష్యం వైపు సాగాలి

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండలం విశదళ గ్రామంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడికొండూరు సీఐ షేక్ నాగూర్ మీరా సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, క్షణికానందాన్ని ఇచ్చే మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. క్రమశిక్షణతో కూడిన విద్య, నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సుబ్బారావు, ఎన్నారై కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్, ఏవో సీతారామయ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేరేచర్లలో పోలీసుల 'పంజా'..

– తెల్లవారుజామున భారీ 'కార్డన్ అండ్ సెర్చ్'..

– 59 వాహనాలు సీజ్.. రౌడీ షీటర్లకు వార్నింగ్

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లా గా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కంకణం కట్టుకుంది. యువత భవిష్యత్తును చిదిమేస్తున్న మత్తు మహమ్మారిని, అసాంఘిక కార్యకలాపాలను సమూలంగా నిర్మూలించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. గత మూడు రోజులుగా జిల్లావ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు, తాజాగా పేరేచర్లలో భారీ ఆపరేషన్ నిర్వహించారు. సోమవారం మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరేచర్ల ఎల్ఎన్ఎస్ కాలనీలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఫిరంగిపురం, తాడికొండ, తుళ్లూరు లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ సీఐలు, మేడికొండూరు పోలీసులు ప్రత్యేక బృందాలుగా విడిపోయి కాలనీని చుట్టుముట్టారు. "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్‌లో భాగంగా ప్రతి ఇంటిని, అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి నిల్వలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 55 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం కాలనీలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తులను పిలిపించి డీఎస్పీ మురళీకృష్ణ ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి జోలికి వెళ్లినా కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తమ ప్రాంతంలో ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీలతో అక్రమార్కుల్లో ఒక్కసారిగా గుబులు మొదలైంది.

# పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** :మండల పరిధిలోని పేకాట రహస్య స్థావరాలపై మేడికొండూరు పోలీసులు సోమవారం మెరుపు దాడులు చేశారు.డోకిపర్రు గ్రామంలో గ్రామం వెలుపల రహస్య స్థావరంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను సీఐ నాగూర్ మేరా సాహెబ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద 5200 నగదును,పేక ముక్కలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.ఈ ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగూర్ మీరా సాహెబ్ తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ వెంట ఎస్సై ఖాజిబాబు, స్పెషల్ బ్రాంచ్ నుండి రమేష్,కానిస్టేబుళ్లు సైదా,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్నేహ పరిమళం రజతోత్సవ వేడుకలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** స్నేహ పరిమళం రజతోత్సవ వేడుకలు శనివారం అమరావతి రోడ్డు లోని హిందూ కాలేజీ ఫార్మసీ కళాశాల నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 150 మంది రిజిస్టర్ చేసుకొనగా 140 మంది సభ్యులు పాల్గొన్నారు అదనంగా ఒక 20 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొన్ని నియమాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి 95 కంపెనీల డెలిగేట్స్ పాల్గొన్నారు. 45 కంపెనీల నుంచి ముగ్గురు ఆపై సభ్యులు పాల్గొన్నారు. బాంబే ,చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ,విదేశాల నుంచి వచ్చినటువంటి వాళ్లలో లండన్ నుంచి అమెరికా నుంచి వచ్చిన వారున్నారు. ఈ అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించడంలో డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ కన్వీనర్ గా, డాక్టర్ ఎస్ వి రమణ కో కన్వీనర్ గా, ఆర్గనైజింగ్ టీం లో ఉన్న లక్ష్మీపతి, సింగంలక్ష్మీ నారాయణ, వేదాంతం వినోద్ కిషన్ ,జీవి సూర్యనారాయణ, కొండా రవిశంకర్, పింగళి రాజేశ్వరరావు, బుచ్చిబాబు,సలీమ్,రమేష్ తదితరులు కొనసాగించారు. కొంతమంది సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. భోజనం తర్వాత కార్యక్రమంలో 75 సంవత్సరాలు నిండినవారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అత్యధిక వయస్సు ఉన్నవారు 85 సంవత్సరాలు పడాల పాల్గొన్నారు, తరువాత 84 సంవత్సరాలు పూర్తి చేసిన జి ఎన్ ప్రసాద్ కంపెనీలో పని చేశారు.వారి తర్వాత జనార్దన్ రావు, ఎంఎస్డి కంపెనీలో పనిచేసే వారు వారికి 83 సంవత్సరాలు వారినీ సన్మానం చేశారు. డాక్టరేట్ పూర్తి చేసినటువంటి ఐదుగురికి సన్మానం చేశారు సన్మాన గ్రహీతలలో డాక్టర్ కాకాని పృథ్వీరాజు డాక్టర్ ఎస్వి రమణ డాక్టర్ పివి రావు డాక్టర్ ఎస్వి రావు తదితరులు ఉన్నారు. ఒకే కంపెనీలో 25 సంవత్సరాలు పనిచేసిన 25 మంది సభ్యులను ఎంపిక చేసి వారికి జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు.

# విను వీధుల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఎందరో త్యాగధనుల ప్రాణత్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్రానంతరం,భారత మేధావి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో దేశ పరిపాలనకు సంబంధించిన నియమాలూ, సూత్రాలతో రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీకి గుర్తుగా ఏటా మన దేశంలో జనవరి 26న 'గణతంత్ర దినోత్సవం'గా నిర్వహిస్తారు. ఇది కేవలం వేడుక మాత్రమే కాదు..భారత సంస్కృతిలో భాగమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించడంతోపాటు స్వాతంత్ర్యోద్యమంలో అమరులైన వారిని గౌరవించుకోవడం ముఖ్య ఉద్దేశ్యమని వక్తలు పేర్కొన్నారు.నియోజకవర్గంలో సోమవారం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.



### మండల పరిషత్ కార్యాలయంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యంతోనే ప్రభుత్వాలు ఏవైనా రాజ్యాంగబద్ధంగా, సమానత్వంతో సమగ్ర పరిపాలన అందిస్తున్నాయని ఎంపీపీ ఎలవర్తిపాటి జైబూన్ బి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గణతంత్ర వేడుకల స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో..

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసిల్దార్ చక్రవర్తి ఆయన కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు గౌరవ వందనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాజ్యాంగబద్ధంగా భారతదేశం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆర్ఐ బోసు బాబు, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో..

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన భారతదేశానికి అత్యంత చారిత్రకమైన రోజు 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,అందుకే మనం ఈ ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కౌన్సిలర్లు,నాయకులు, తదితరులు ఉన్నారు. ముప్పాళ్ళ మండలంలో తహసిల్దార్, ఎంపీడీవో,వ్యవసాయ శాఖ, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి గణతంత్ర దినోత్సవం వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శ్రీనివాసరావుపేటలోని భరతమాత విగ్రహం వద్ద 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యదర్శి నారదాసు వీర మణింద్ర ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిచారు. అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతరావు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ కేంద్ర స్పైసెస్ బోర్డ్ మెంబర్ కొత్తూరు వెంకట సుబ్బారావు విచ్చేసారు జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం భరతమాత విగ్రహానికి పూలమాలలు వేశారు. శిశు మందిర్ లోని విద్యార్థులతో పాటు వందేమాతర గేయాన్ని ఆలపించి గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వల్లూరి జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం అని అన్నారు. జిల్లా కార్యదర్శి నారదాసు వీరమణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ , 18వ వార్డు టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ ఉల్లి గోపాల్ , జనసేన నాయకులు ఆళ్ళహరి, శిశు మందిర్ కార్యదర్శి న్యాయవాది ప్రదీప్, మాజీ కార్పొరేటర్ శ్రావణి కుమారి, రాష్ట్ర బిజెపి నాయకులు తోట రామకృష్ణ, భీమినేని చంద్రశేఖర్, చరక కుమార్ గౌడ్, రాజేష్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధా మాధవి, జూపూడి దుర్గాభవాని, స్వాతి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, కార్యదర్శి నారాయణ రెడ్డి, శ్రీను నాయక్, తురకా రామారావు ఉపాధ్యక్షులు మేకల మాధవ యాదవ్, కుప్పల హనుమంతరావు, కుందూరు నాగేశ్వరరావు, స్వాతి, దివ్యజ్యోతి, అంబటి వెంకటేశ్వర్లు 18వ వార్డు నాయకులు నారదాసు శ్రీహరి, కోటేశ్వరావు, పొట్టి శివ, అంకమ్మ రావు దాసరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# తాడికొండ "అడ్డ రోడ్డు"సెంటర్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**తాడికొండ మేజర్ న్యూస్:** జనవరి 26వ. తేదీ పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే "రిపబ్లిక్ డే" సందర్భంగా గుంటూరు జిల్లా తాడికొండ మండలం తాడికొండ గ్రామ పరిధిలోని తాడికొండ అడ్డరోడ్డు సెంటర్ లోగల " అమ్మ మదర్ తెరిసా," స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ డాక్టర్ తోడేటి పూలరాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సంస్థ కార్యాలయం ఆవరణంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రెటరీ కే లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లి బాబురావు, మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంత స్వచ్ఛమైనప్పటికీ దానిని అమలు చేసే పాలకులు వక్రమార్గంలో ఉంటే అది ఎంత పవిత్రులకు అందమైనప్పటికీ వారికి అనుగుణంగా ఉపయోగించు కుంటున్నారు. బహుజన సమాజ్ పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శృంగారపాటి బాబురావు మాట్లాడుతూ,. ఈ దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ గా స్వతంత్రంగా బతకాలంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పక్కాగా అమలు జరగాలన్నారు. బహుజన నేత కాన్సీ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను పణికి పుచ్చుకొని ఆ దిశగా పనిచేసే ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి భారత రాజ్యాంగం రుచిని చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** 21 ఏళ్ల క్రితం పేరేచర్ల ఎస్ జి వి ఆర్ హై స్కూల్ వాతావరణంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం వృత్తిరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు ఇప్పుడు మళ్లీ చదువులమ్మ ఒడి చేరి అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు రోజంతా సందడి చేశారు మేడికొండూరు మండలంలోని పేరేచర్ల ఎస్ జి వి ఆర్ హై స్కూల్ 2003- 2004 లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు అందరూ కలిసి ఉత్సాహంగా గడిపారు ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు తమకు విద్య నేర్పిన గురువుల కోటేశ్వరరావు కొండవీటి రాజేంద్రప్రసాద్ కొడాలి లావణ్య బైరపనేని లక్ష్మీ సునీత ఇందిరాదేవి. శ్రీనివాసరావు. నాగేశ్వరరావు. రమాదేవి. శ్రీనివాసరావు. ఇతరు ఇతర గురువులను ఘనంగా సత్కరించారు విందు భోజనాలు ఆటపాటలతో ఉషారుగా గడిపారు.

# సురక్షిత ప్రయాణం.. గమ్యం సుగమం

## యూనివర్సల్ కాలేజీ విద్యార్థుల భారీ వాకథాన్

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణే లక్ష్యంగా, రహదారి భద్రతే ధ్యేయంగా యూనివర్సల్ కాలేజీ విద్యార్థులు కదంతొక్కారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2026 సందర్భంగా సోమవారం యూనివర్సల్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో భారీ వాకథాన్ నిర్వహించారు.యూనివర్సల్ కాలేజీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పేరిచర్ల జంక్షన్ వరకు ఉత్సాహంగా సాగింది. అక్కడ విద్యార్థులు, అధ్యాపకులు కలిసి భారీ మానవహారంగా ఏర్పడి వాహనదారుల్లో చైతన్యం నింపారు. ప్లకార్డులు చేబూని నినాదాలు చేశారు. అతివేగం, రాష్ డ్రైవింగ్ ప్రమాదకరమని, నెమ్మదిగా వెళ్లే సురక్షితంగా గమ్యం చేరాలని సూచించారు.

# తెనాలి గ్రంథాలయ అధికారిణికి పురస్కారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** గుంటూరులో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గుంటూరు జిల్లా ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా కడియాల సుజాత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము, అవార్డును అందుకున్నారు. ఉత్తమ గ్రంథాలయ అధికారిణి గా అవార్డు అందుకున్న సుజాతను గ్రంథాలయ చైర్మన్ భీమినేని వందనాదేవి, గ్రంథాలయ కార్యదర్శి వంకదార సుబ్బరత్నమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, నాగేంద్రం, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




## మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణ రావు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుని లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య భావాలను రక్షించుకోవలసిన సమయం ఆసన్నమైందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి మాజీ సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గుంటూరులోని లాడ్జి సెంటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జన విజ్ఞాన వేదిక, జన చైతన్య వేదిక, అవగాహన, రేట్ పేయర్స్ అసోసియేషన్, బీసీ జన మహాసభ లాంటి పౌర సంస్థల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా కె. ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ అమలు ప్రమాదంలో పడిందని గవర్నర్లు అనేక రాష్ట్రాలలో శాసన సభల నుండి వాకౌట్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా పని చేసి పదవీ విరమణ చేసిన వారికి గవర్నర్లుగా, రాజ్యసభ సభ్యులుగా పదవులు కట్టబెట్టడం వలన న్యాయ వ్యవస్థ పతనమౌతుందన్నారు. సంఘం సభ్యులు గోరంట్ల వెంకట్రావు భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయించారు. కె.ఎస్. లక్ష్మణరావు రచించిన జన విజ్ఞాన వేదిక ప్రచురించిన భారత రాజ్యాంగ నిర్మాణము అనే పుస్తకాన్ని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.వి. చలపతిరావు, భారత రాజ్యాంగ ముఖ్యంశాలు అనే పుస్తకాన్ని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, బిసి మహా జనసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనపర్తి రాఘవరావు, జన విజ్ఞాన వేదిక నేతలు వి.వి.కె సురేష్, టి.ఆర్. రమేష్, టి.చాందిని, జాన్ బాబు, ఎస్.ఎం. సుభాని, బాల బాయన్న తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ నిరులలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** విజ్ఞాన్ పలకలూరు ప్రాంగణం లో సోమవారం 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం లో ఆచార్యులు గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ సి. ఎస్. ఎన్. రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. జాతీయ పతాకా విష్కరణ మరియు జాతీయ గీతాలాపన తో ప్రారంభమైన ఈ కార్యక్రమం లో విజ్ఞాన్ నిరుల, డిగ్రీ మరియు పి జి కళాశాల విద్యార్థులు, విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షులు లావు రత్తయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ షేక్ నఫీస్ బాషా



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ నఫీస్ బాషా తన విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకుగాను పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించడం, నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం, న్యాయచట్ట పరిజ్ఞానంలో విశేష నైపుణ్యం కలిగి ఉండి కేసులను సమర్థంగా పరిష్కరించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.గత సంవత్సరం కూడా రాష్ట్రస్థాయి సేవా పథకం లభించింది. వరుసగా లభిస్తున్న ఈ గౌరవాలు మాచర్ల రూరల్ సీఐ అంకితభావం, పనితనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# విజ్ఞాన్‌లో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి ముందుగా నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. యూనివ ర్సిటీకి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ గడిచిన 77 ఏళ్లలో మన దేశం వ్యవసాయం, పరిశ్రమలు, అంతరిక్ష, వైద్య, శాస్త్రసాంకేతిక రంగాల్లో విస్తతంగా అభివృద్ధి సాధించిందన్నారు.విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను సమపాళ్లలో పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతలనూ నిర్వర్తించాలి

## డాక్టర్ టీ .సేవకుమార్, అధ్యక్షులు ,ఐఎంఏ గుంటూరు శాఖ



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ప్రతి భారతీయ పౌరుడు వృత్తిపర ,కుటుంబ పర బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా తప్పనిసరిగా నిర్వర్తించాలని ,అప్పుడే దేశం బాగుంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ అధ్యక్షులు, డాక్టర్ టి .సేవ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో జిఎంఎ భవనంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. నేటి సమాజంలో ఆర్థిక ,సామాజిక అసమానతలు బాగా పెరిగిపోతున్నా యని ,ఈ అసమానతలు ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. పరిపాలనలో రాజ్యాంగ అమలుకు, ప్రజాస్వామ్య మనుగడకు ఓటరే పునాది అని, ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు కులం ,మతం, పార్టీ ,డబ్బు ,మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఆలోచించి, బాధ్యతాయుతంగా చట్టసభలకు పంపే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఎ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి సంజయ్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమయోధుల పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని , స్వతంత్ర పాలనకు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి, ఆచరించి స్వేచ్ఛయుత జీవనాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ కిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయం క్రమశిక్షణతో సామాజిక బాధ్యతలలో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే దేశంలో సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ, జిఎంఎ కార్యదర్శి డాక్టర్ జి .రాజేష్, సీనియర్ వైద్యులు డాక్టర్ కె .సురేష్ కుమార్ ,డాక్టర్ బి .బి. అప్పారావు, డాక్టర్ కె .కృష్ణమూర్తి ,డాక్టర్ ఎల్. మోహన్ భాస్కర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు 'ఉపాధి' బాట.. భవితకు బంగారు పేట!

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** గ్రామీణ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం శక్తితో ఎదగాలని, నిరుద్యోగాన్ని జయించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మేడికొండూరు మండలంలోని దళిత భోజనం రిసోర్సెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో, మండల కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల అధ్యక్షతన యువతకు ఉద్యోగ, ఉపాధి మరియు నైపుణ్య అభివృద్ధి అంశాలపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మేడికొండూరు వెలుగు డిపార్ట్మెంట్ సీసీ పూర్ణయ్య గారు మాట్లాడుతూ.. పేదరికాన్ని జయించడానికి ప్రభుత్వం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇది కేవలం రుణం మాత్రమే కాదని, గ్రామీణ యువత, మహిళలు మరియు యస్.హెచ్.జి సభ్యులు చిన్న వ్యాపారాలు స్థాపించుకోవడానికి అందించే గొప్ప అవకాశమని వివరించారు.

# ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** పదవ తరగతి తర్వాత పాలిటెక్నిక్ చేయాలనుకునే విద్యార్థులకు ఎన్ఆర్ఐ కాలేజీ అడ్మిన్ మేనేజర్ బండారు సీతారామయ్య శుభవార్త అందించారు. ఈ ఏడాది తమ కళాశాలలో ఎటువంటి ఫీజు లేకుండా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ ఇస్తున్నామని, మెటీరియల్ కూడా ఉచితంగానే అందిస్తామని ప్రకటించారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జీవితంలో త్వరగా సెటిల్ అవ్వడానికి పాలిటెక్నిక్ మంచి మార్గమని హెచ్ఎంలు విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతున్న రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి రఘునాథ్, సెక్రటరీ గోనుగుంట్ల వెంకటేలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు జెడ్పీ హెచ్ఎం జయప్రద, పేరేచర్ల హెచ్ఎం రంగరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**– ప్రభుత్వం వడ్డెరల అభివృద్ధికి కృషి చేయాలి**

**– వడ్డెర ప్రజాగళం రాష్ట్ర అధ్యక్షుడు ఇడగొట్టు నాగేశ్వరరావు**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విద్య లేని కారణంగానే వడ్డెరలు సమకాలీన సమాజంతో సమానంగా ఎదగలేకపోయారని, పిల్లలను బాగా చదివించి మంచి ఉన్నత స్థాయికి చేరుకొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వడ్డెర ప్రజాగళం అధ్యక్షుడు ఇడగొట్టు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన రాష్ట్ర వ్యాప్త పర్యటన భాగంగా పట్టణములో పర్యటించారు. వడ్డెర కాలనీని సందర్శించి వారి యొక్క ఆర్థిక ,సామాజిక, రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నేటికీ 90% వడ్డారులు బేల్దారి పని చేసుకుంటూ, రిక్షాలు తొక్కుకుంటూ దీన స్థితిలో కొనసాగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లోన్లు రాయితీలు తెలియదని ఎలా తెచ్చుకోవాలని అధ్యక్షుడిని అడిగారు. నేటికీ దొక్కాడితే కాని రెక్కాడని స్థితిలో వడ్డర్లు కొనసాగుతున్నారంటే ఈ ప్రభుత్వాల యొక్క వైఫల్యం అని చెప్పవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఓటు బ్యాంకు కలిగిన ,ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారు తప్ప వారి విద్యకు గాని సామాజిక, ఆర్థిక అభివృద్ధి కి ఈ ప్రభుత్వాలు తోడ్పాటు ఇవ్వడం లేదని వాపోయారు. వడ్డెరలో చాలామందికి పెన్షన్లు కూడా అందడం లేదన్నారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు వడ్డెర సంఘ నాయకుడు ఒంటి పులి వీర రాజు, పసుపులేటి బాలయ్య, బురుసు అంకేశ్వరరావు ,ప్రసాద్, శ్రీకాంత్, శ్రీను,గుంటూరు జిల్లా మేడికొండూరు కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ సంజీవరావు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :**దుగ్గిరాల. మండలంలోని. గ్రామాలలో ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నుఘనంగా నిర్వహించారు . మండల పరిషత్ ,పంచాయతీ రెవెన్యూ, కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ షేక్ జబీన్ ,అధికారులు నాయకులు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో జెండా ను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు అదేవిధంగా దుగ్గిరాల పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో కార్యాలయ ఏఓ వి చంద్రమోహన్ ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయి చైతన్య , జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు , రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,ఎంపీటీసీ చిలువూరు మరియ రోజమ్మ. జున్ను ఖాన్ , దేవరపల్లి చంటి , ఎద్దు శివమణి యార్డు డైరెక్టర్ కె జోగేంద్ర ప్రసాద్, కేసం నేని వాసు బాబు ,పంచాయతీ కార్యదర్శి తెనాలి మురళీకృష్ణ, పసుపులేటి రవి, నక్క చిరంజీవి ,బొజ్జ. బాలు, గరిక శ్రీనివాసరావు, ఏఎస్ఓ పివి సూర్యనారాయణ ,సర్వేయర్ గోపాలరావు, ఆర్ఐ కె మల్లేశ్వరి ,వీఆర్వోలు అనిల్ వర్మ ,బాబురావు, కిషోర్ ,ప్రవీణ్, రాజశేఖర్ ,ప్రభాకర్ ,డీలర్లు ,సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

# న్యాయస్థాన భవనముల సముదాయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్** : గురజాల న్యాయస్థాన భవనముల సముదాయము లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ స్వామీ వివేకానంద డాక్టర్ ఏ పి జే అబ్దుల్ కలాం గార్ల చిత్రపటాలకు 10 వ అదనపు జిల్లా జడ్జి జి ప్రియదర్శిని సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు విజయవాడ మెట్రో పొలిటన్ జడ్జి ఎం ఎస్ కరిముల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జిల్లా జడ్జి ప్రియదర్శిని జాతీయ జెండా ను ఆవిష్కరించారు సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు విజయవాడ మెట్రోపాలిటన్ జడ్జి ఎం ఎస్ కరీముల్లా జాతీయ జెండా కు సెల్యూట్ చేశారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు న్యాయవాదులు జెండాకు సెల్యూట్ చేశారు అనంతరం జిల్లా జడ్జి ప్రియదర్శిని సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు న్యాయవాదులు విజయవాడ మెట్రోపాలిటన్ జడ్జి ఎం ఎస్ కరిముల్లా నెల్లూరు కోర్టులో జడ్జి అబ్దుల్ రెహ్మాన్ భీమవరం జిల్లా కోర్టు ఏ పి పి బ్రహ్మయ్య ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏ పి పి కె సూర్యరాజు జానిభాష ఏ జి పి కె విశ్వనాథం సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి ఎస్ వెంకటేశ్వరరెడ్డి బి జయరామిరెడ్డి కె వి నాగార్జున బి ఎన్ వి హనుమంతరావు ఏ వి పూర్ణారెడ్డి పి హుస్సేన్ ఖాన్ కె ప్రభుదాసు ఏ శ్రీనివాసరావు బి నాగిరెడ్డి ఎం శ్రీనివాసరెడ్డి చీతిరాల కోటేశ్వరరావు కత్తి చలామరాజు కర్రా చిన కోటేశ్వరరావు కావూరి రామకృష్ణ ఎం ప్రసాదరావు లింగరాజు బి జ్ఞానసుందరి సి హెచ్ సురేష్ సైదా మణిదీప్ గురుప్రసాద్ సి హెచ్ తిరుమలరావు పి కనక రాజు బి కిరణ్ పి భవాని మద్దాళి పద్మావతి నాగలక్ష్మి స్వామీ టి సాల్మన్ రాజు సైదులు న్యాయవాది గుమస్తాల సంఘం అధ్యక్షులు కర్రా గిరిబాబు పాటి సతీష్ గడిపూడి ఆదినారాయణ అక్కిరాజు విష్ణు సాయబా పీర్ అహ్మద్ కత్తి బాబు దుర్గారావు కోర్టు సిబ్బంది యర్రయ్య దానం లింకన్ శశికళ రామకృష్ణ హనీఫ్ బి సీతు నాయక్ అంజని నాయక్ శ్రవణ్ మణి గౌతమ్ జిలాని శ్రీకాంత్ ఓంకార్ హనీఫ్ కిషోర్ జాతీయ జెండా కు సెల్యూట్ చేసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ 2 డి శ్రీధర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై పవన్ కుమార్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ అన్వేష్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ విష్ణు చిరంజీవి, విద్యుత్ సబ్స్టేషన్లు లో విద్యుత్ అధికారులు, మాచవరం గ్రామపంచాయతీలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కే కోటేశ్వరరావు, పాఠశాలలో హెచ్ఎమ్స్, జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ యన్. నాగమల్లేశ్వర రావు, డీటీ కీర్తి సుధా, పోలీస్ శాఖ ఏఎస్ఐ శేఖర్, ఎంపీడీఓ విష్ణు చిరంజీవి, వీఆర్వోలు లోకేష్, హరి సింగ్, కోటేశ్వర రావు రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గల్లా నాగేశ్వరరావు, కూటమి మండల కన్వీనర్లు బడిగించల వెంకటేశ్వర్లు, పెరుగు రామయ్య, కార్యదర్శి పెద్ద సైదా, బొమ్మిరెడ్డి శ్రీనివాసరావు, ఒంటరి హనుమంతరావు, మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్లు రాగిడి నరేష్ , ఎల్ల శివ పార్వతి సాంబశివరావు, యామని రామారావు, గుదె రామారావు, దొండేటి. కృష్ణారెడ్డి, పి నరసింహారావు, నరేంద్ర, మండ్ల మంగమ్మ,మాజీ సర్పంచ్లు చింతపల్లి జానీ భాష, బొగ్గవరపు అంజయ్య, తదితర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యన్. నాగమల్లేశ్వర రావు జాతీయ జెండాను ఆవిష్కరించి, మాచవరం మండలంలోని కార్యాలయ అభివృద్ధి, ప్రగతి, ప్రజాసేవ లక్ష్యాలపై సందేశం అందించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారితో పాటు, రాజ్యాంగ రూపకల్పనకు సహకరించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డా. రాజేంద్ర ప్రసాద్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, బి.ఎన్. రావు ల సేవలను గుర్తు చేశారు. స్కూల్ పిల్లలు నోట్ బుక్స్ పంపిణి చేయటం జరిగింది. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం లోని జిల్లా గ్రంధాలయ సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లను పంపిణీ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మక దినం అని పలువురు కొనియాడారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనా దేవి, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ,

కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కంపా శ్రీనివాసరావు, సీనియర్ సహాయకులు రావల కుమార్, అసిస్టెంట్ లైబ్రేరియన్గింజుపల్లి శ్రీనివాసరావు, లైబ్రేరియన్ జమ్ముల వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ వై. బ్రహ్మయ్య, టైపిస్ట్ జి. రాజేష్, రికార్డ్ అసిస్టెంట్ యమ్.సంజయ్, ఆఫీస్ సబార్డినేట్ వి.రాజేశ్వరి జె.పర్వీన్ సుల్తానా, చెరుకూరి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పూర్వ విద్యార్థి పాఠశాలకు విరాళం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలో విజయనభ్యసించిన పూర్వ విద్యార్థి అదే పాఠశాలకు విరాళాన్ని అందించినందుకు పలువురు అభినందించారు . గ్రామానికి చెందిన టి పార్వతి 1984 85వ ఏడాదిలో పాఠశాల విద్యనభ్యసించి హైదరాబాద్ ఎలక్ట్రాన్స్ కంపెనీలో హెచ్ఓడిగా పని చేస్తూ పాఠశాలకు విరాళాన్ని అందజేసినందుకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు. 10వ తరగతిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు పొందిన విజేతలకు 5000 ,3000, 3000 రూపాయలను బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు. తొమ్మిదో తరగతిలో ప్రధమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 1500 లు 1500లు చొప్పున బహుకరించారు. ఎనిమిదో తరగతి విద్యార్థినికి ఆర్థిక సహాయంగా 2000 రూపాయలు ను అందజేశారు. పాఠశాలకు విరాళం ను అందజేసిన పూర్వ విద్యార్థి టీ పార్వతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బృందం విద్యార్థు నులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రైలు పేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామం లోని రైలు పేట లో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహాం. వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమా లలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు ,ఎస్సై ఎస్ వెంకట రవి , టీ స్టాల్ అధినేత బి .ప్రసాద్, కే జోగేంద్ర ప్రసాద్ వెంకటరావు తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు .కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు.

## రైతు సాధికార సంస్థలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**గుంటూరు మేజర్ న్యూస్:** రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సీఈవో రామారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో సోమవారం నిర్వహించారు దశాబ్దాలుగా ఆంగ్లేయుల పాలనలో దేశం లో అభివృద్ధి జరగలేదని, స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి పథంలో నడిచిందని పేర్కొన్నారు.రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచవ్యాప్తం గా విస్తరించడంలో విజయ్ కుమార్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 12 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

ఈ సంవత్సరం మార్చి నాటికి 18 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకొచ్చి 20 లక్షల ఎకరాల్లోకి తీసుకురావాలని లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామంలోని వంతెన వద్ద గల పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు .ఎస్సై ఎస్ .వెంకట రవి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు ,కే జోగేంద్ర ప్రసాద్, ఏ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మార్కెట్ యార్డులో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, డైరెక్టర్ కె జోగేంద్ర ప్రసాద్, యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్ఐ ఎస్ వెంకట రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఎస్ఐ ఎస్ వెంకట రవి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు .స్వాతంత్ర సమరయోధులు గాంధీ ,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు .కార్యక్రమంలో స్టేషన్ రైటర్ శ్రీనివాసరావు , వల్లూరు నరసింహారావు ,ఎద్దు శివమణి, స్టేషన్ సిబ్బంది శ్రీనివాసరావు ,ప్రసాద్ ,సాంబయ్య ,లోకేష్, విశ్వేశ్వరరావు ,సతీష్, సైదా ,షేక్ సర్ఫుద్దీన్, కె భాస్కరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ డి టి గా కీర్తి సదా స్రవంతికి అవార్డు



మాచవరం, మేజర్ న్యూస్ మాచవరం డిప్యూటీ తాహసిల్దార్ కీర్తి సదా స్రవంతికి ఉత్తమ డీటీగా అవార్డు అందజేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా .ఈ సందర్భంగా మాచవరం డిటి కీర్తి సుదా స్రవంతిని మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, ఆర్.ఐ, ఆయా గ్రామాల వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది అభినందించారు. గురజాల రెవిన్యూ డివిజన్లో డిప్యూటీ తాసిల్దార్ గా ఎన్నో సేవలు అందించారని ఆమె సేవాభావానికి గుర్తించినటువంటి జిల్లా అధికారులు ఈ అవార్డు అందజేశారని, కష్టపడ్డ వారికి ప్రభుత్వం ద్వారా గుర్తింపు ఉంటుందని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. జిల్లా ఉత్తమ డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సదా స్రవంతి మాట్లాడుతూ ఈ అవార్డు రావటం వలన ఇంకా నాకు బాధ్యతలు ఎక్కువ గా ఉంటాయని, నాకు ఈ అవార్డును అందజేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా రెవిన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆమె అన్నారు .

## సూర్య దినపత్రికకు పెరుగుతున్న ఆదరణ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య కు పాఠకుల ఆదరణ రోజు రోజుకు పెరుగుతోందని కేర్ డెంటల్ కళాశాల చైర్మన్ సయ్యద్ రసూల్ అన్నారు. సోమవారం పొత్తూరు కేర్ దంత వైద్యశాలలో "ఎన్ డి పి సూర్య" 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ... అన్ని రకాల వార్తలను విశ్లేషించి పుష్పక్షపాతంగా పాఠకులకు అందిస్తున్న దినపత్రిక "ఎన్ డి పి సూర్య" అని కొనియాడారు. కార్యక్రమంలో గుంటూరు వైద్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ జి సుబ్బారావు, కేర్ దంత వైద్య కళాశాల సీఈవో సయ్యద్ ముజాహిద్ అలీ, ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కేర్ డెంటల్ కళాశాలలో గణతంత్ర దినోత్సవం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు పొత్తూరు సమీపంలోని కేర్ డెంటల్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు మెడికల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ జి సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కేర్ డెంటల్ కళాశాల చైర్మన్ సయ్యద్ రసూల్, కేర్ దంత వైద్య కళాశాల సీఈవో సయ్యద్ ముజాహిద్ అలీ, ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, సీనియర్ అధ్యాపకులు మహబూబ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల ఆర్డీవో కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆర్డీవో మురళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు గురజాల తాసిల్దారు వారు ఎం దుర్గేష్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాజ్యాంగ పూర్తి ని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయసిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు విద్యార్థులు ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ ఎమ్మార్వో ఎన్ దుర్గేష్ ఆవిష్కరించారు ఎమ్మార్వో కార్యాలయం నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించడం ద్వారా మనం స్వేచ్ఛ వాయువుల పీల్చటానికి అవకాశం లభించింది అని రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం రోటరీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చందు, కార్యదర్శి జీవీ నారాయణ, కోశాధికారి హరిప్రసాద్, అమరావతి రీజియన్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నం, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ మురళీకృష్ణ, పావులూరు రాంబాబు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సిఐ విజయ్ కుమార్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అచంచలమైన అంకితభావంతో, ప్రతిభ కనబరిచినందుకు గాను సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పి విజయ్ కుమార్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి చామ శ్రీధర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సోమవారం మంగళగిరి కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన రిపబ్లిక్ డే సభనందు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రజాప్రతినిధులు,ఎక్సైజ్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# "వందేమాతరం" స్ఫూర్తితో మార్మోగిన మేడికొండూరు

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** యావత్ జాతిని స్వాతంత్ర్య సంగ్రామంలో ఉర్రూతలూగించిన "వందేమాతరం" గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం మేడికొండూరు పులకించింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు, మేడికొండూరు సెంటర్‌లో సీఐ నాగుల్ మీరా భాషా ఆధ్వర్యంలో ఒక స్ఫూర్తిదాయకమైన అవగాహన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో మేడికొండూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి భాగస్వామ్యంతో మేడికొండూరు సెంటర్ దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా సీఐ నాగుల్ మీరా భాషా మాట్లాడుతూ, వందేమాతరం గీతం యొక్క గొప్పతనాన్ని వివరించారు. "కోట్లాది మంది భారతీయుల హృదయాల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించి, ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఈ మహత్తర గీతాన్ని సరిగ్గా 150 ఏళ్ల క్రితం, నవంబర్ 7, 1875 న బంకిం చంద్ర చటర్జీ రచించారు" అని ఆయన గుర్తుచేశారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రతీ ప్రభుత్వ కార్యక్రమంలోనూ ఈ గీతాన్ని గౌరవంగా ఆలపించడం మన జాతి గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా జాతీయ గీతం యొక్క ప్రాధాన్యతను యువతరానికి తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.

## ఎన్నారై కళాశాలలో 77వ గణతంత్ర వేడుకలు



**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని విసదళ అడ్డ రోడ్డులో గల ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డోలా సంజయ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ డోలా సంజయ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించడమే లక్ష్యంగా రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అకాడమిక్ డైరెక్టర్ కోట శ్రీనివాసు మాట్లాడుతూ, యువత రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్య, పరిశోధన, నూతన ఆవిష్కరణల ద్వారా భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ బి. సీతా రామయ్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా మారి, సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా గౌరవించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటెల్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేరేచర్ల లో గల ఇండియన్ హై స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి వాతావరణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్పర్ల రాఘవులు రిటైర్డ్ ఆర్టీసీ ఫ్లయింగ్ స్క్వాడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవశీ గురించి పిల్లలకు విశ్లేచించారు. ఈ సందర్భంగా డా. జయకుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించి, విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రాణి జయకుమార్ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం జాతీయ గీతాలాపనతో ,విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికల ద్వారా భారత రాజ్యాంగ విలువలు, ఐక్యత మరియు సమగ్రతను చాటిచెప్పారు. వారి ప్రదర్శనలు దేశంపై ఉన్న ప్రేమను స్పష్టంగా ప్రతిబింబించాయి. కార్యక్రమం చివర్లో దేశ సేవకు అంకితమయ్యేలా ప్రతిజ్ఞ చేసి, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ముగించారు. ఈ వేడుక విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిలో దేశభక్తి ఉత్సాహాన్ని నింపింది.



## భారత రాజ్యాంగం మహోన్నతమైనది

### - రాష్ట్ర బీసీ నాయకులు దర్శి భాస్కరరావు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారత పౌరులందరికీ స్వేచ్ఛగా ధైర్యంగా బ్రతకడానికి అవకాశం కల్పించింది మన భారత రాజ్యాంగం మహోన్నతమైనదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన పెదకాకానిలోని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ సారధ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దర్శి భాస్కరరావు మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చిందని. దేశానికి రాజ్యాంగము తయారు చేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పాటైందని దీనికి అధ్యక్షుడుగా డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారని తెలిపారు 1947 ఆగస్టు 29 న డా.బి.ఆర్. అంబేద్కర్ చైర్మన్ గా రాజ్యంగ ముసాయిదా కమిటీ ఏర్పడడంతో పాటు .రాజ్యాంగం తయారు చేయడానికి ఎంతమందో మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రజాస్వామ్య విధంగా రూపొందించారని అన్నారు. అనేక సవరణల అనంతరం 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించడంతో భారత రాజ్యాంగానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కాలం పట్టింది. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యంగముగా గుర్తించబడిందని అన్నారు అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలు పరచడంలో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా రూపొందడంతో పరిణామ దశ పూర్తి కావడంతో 1930 జనవరి 26 న పూర్ణ స్వరాజ్ కు భారత జాతీయ కాంగ్రెస్ పిలుపునిచ్చిన రోజు కావటంతో 26 జనవరిని ఎంపిక జరిగినట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాష్ట్యాంగాం. ఈ రాజ్యాంగం వల్లనే మనకు స్వచ్ఛగా జీవించడానికి హక్కులు ఉన్నాయన్నారు వీటితోపాటు మనం ఇంత స్వచ్ఛగా, ధైర్యంగా బతకడానికి మందేశ సైనికులు, మనదేశ స్వాతంత్ర్య పోరాట ధీరులు ముఖ్య కారణం అన్నారు అయినప్పటికీ వీటికి మన దేశంలో



ఏదరికం, అవిసం, నిరుద్యోగులు, మహిళల భద్రత, రైతుల ఆత్మహత్యలు వంటి ఎన్నో సమస్యలు పెరుగుతున్నాయని వీటిని అధిగమించడానికి మన మందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రఎమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పుప్పాల సాంబయ్య పాగోలు రాము, ఆత్మకూరి వెంకటేశ్వర్లు ఆలపాటి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు పెదకాకాని మండల పరిధిలోని సిబార్ దంత కళాశాలలో కళాశాల పాలకమండలి సభ్యులు దుర్గాప్రసాద్ భారతదేశ జెండాను ఎగురవేశారు కార్యక్రమంలో కళాశాల డీన్, లింగమనేని కృష్ణ ప్రసాద్ కళాశాల డైరెక్టర్ కృష్ణమోహన్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు పెదకాకాని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ కాంత్ భారత దేశ పతాకాన్ని ఎగురవేశారు పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు భారత దేశ జెండాను ఎగరవేశారు పెద్దకాకాని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి జి ప్రసాదరావు భారతీయ జెండాను ఎగరవేశారు వివా, వివిఐటి విశ్వవిద్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25ఖ బెటాలియన్ ఎన్ సి సి గుంటూరు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సుశాంత్ కుమార్ మిశ్రా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివా, వివిఐటి ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాజ్యాంగం మనకు హక్కుల తో పాటు కొన్ని బాధ్యతలు కూడా అప్పగించిందని వాటిని సక్రమంగా నెరవేర్చి దేశభక్తి గల పౌరులుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ కొడాలి రాంబాబు, వివా డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కే శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- పరీక్షలు పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తాడు
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలుద్దాం
- మంగళగిరిలో లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి లోకేష్
- లూథరన్ క్రీస్తు కరుణాలయాన్ని ప్రారంభించిన మంత్రి





**మంగళగిరి, మేజర్ న్యూస్:** అందరం కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి రూపుదిద్దుకుంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం(ఏఈఎల్ సీ) ఆత్మకూరు ప్యారిష్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎవరూ ఊహించని విధంగా మన మందిరాన్ని పునర్ నిర్మించుకోవడం జరిగింది. నేను ఎన్నోసార్లు మన గ్రామానికి వచ్చినా, చర్చికి వచ్చినా, దేవాలయానికి వచ్చినా ఒక్కటే చెబుతాను. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా దేవుడు మనకు ఇస్తాడు. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ మందిరం పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం దేవుడు కల్పించాడు. చర్చి నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తిచేయాలని చెప్పాను. ఏ పని చేసినా సంకల్పం, పట్టుదల ముఖ్యం. పునర్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అద్భుతంగా మందిరాన్ని నిర్మించారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంకల్పం, పట్టుదలకు ఇదో ఉదాహరణ. చేయి చేయి కలపితే మనం అనుకున్నది సాధించగలుగుతాం.



### కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఈ రోజు సమాజాన్ని చూస్తే.. చిన్న, చిన్న విషయాలకే ఆందోళన చెందుతున్నారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేవుడు పరీక్ష పెడితే.. సంకల్పంతో జయించాలి. 2019లో మంగళగిరి నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మన గ్రామాన్ని, నియోజకవర్గాన్ని దేవుడి ఆశీస్సులతో దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోగలుగుతాం. మంగళగిరిని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం. కులాలు వేరైనా, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని, కష్టాలను కలిసికట్టుగా ఎదుర్కొందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, కేరళ రిటైర్డ్ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, ఏఈఎల్సీ మాజీ మధ్యమ గుంటూరు సినడ్ బిషప్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ జే.ఏసురత్నంతో పాటు సంఘ పెద్దలు, పాస్టర్లు, పెద్దఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు.

# యేసు నామమే స్వస్థత మారుమనసుతోనే జీవన మార్పు

- దేవుని సహవాసమే శాంతి మార్గం
- సేవ, విశ్వాసం, మారుమనసుతో దేవునికి దగ్గరవ్వాలి
- దైవ సంకల్పంతోనే మహోత్సవాలు ఆధ్యాత్మికతతో సమాజ మార్పు.





**పెదకాకాని మేజర్ న్యూస్ :** దైవ సంకల్పంతో నిర్వహిస్తున్న బైబిల్ మిషన్ మహోత్సవాలు ఆధ్యాత్మిక సౌందర్యాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయని, సమాజ మార్పులో ప్రభావం చూపాయని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 88వ బైబిల్ మిషన్ మహోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులను ప్రోత్సాహపరిచే విధంగా దైవ సందేశాలు కొనసాగాయి. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను ధార్మిక జీవన మార్గంలో ప్రోత్సహించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని తెలిపారు. మారుమనసే స్వస్థతకు మొదటి మెట్టు అని, యేసు నామములో సంపూర్ణ స్వస్థత లభిస్తుందని బోధించారు. బైబిల్ ఆధారంగా దేవాలయాలు నిర్మించటం ద్వారా ఆధ్యాత్మిక విలువలు బలపడతాయని, పరమ దేవుడే మన పక్షమై ఉండగా భయపడవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. దేవుడు నీతిమంతులను మహిమ పరుస్తాడని, మన ప్రతి కార్యం ద్వారా దేవునికి మహిమ కలగాలనే భావనతో జీవించాల్సిన అవసరం ఉందన్నారు. దేవుని మహిమ వెలుగు సకలజనులపై నిరంతరం ఉంటుందన్నారు. భక్తులు సమర్పించే కానుకలు పూర్తిగా దేవుని సేవకే వినియోగించబడాలని, వ్యక్తిగత లాభాలకు కాకుండా సమాజ హితానికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. దేవుని సహవాసానికి మరింత దగ్గరగా రావడం ద్వారా మన జీవితాల్లో శాంతి, ఆనందం, ఆశీర్వాదాలు వెల్లివిరుస్తాయని తెలిపారు. క్రైస్తవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు, మానవత్వం, ప్రేమ, సేవాభావాన్ని విస్తరింపజేస్తాయని ఆయన వివరించారు. మారుమనసే నిజమైన స్వస్థతకు మార్గమని పేర్కొన్నారు. యేసు నామములో సంపూర్ణ స్వస్థత లభిస్తుందని, విశ్వాసంతో చేసే ప్రార్థనలకు దేవుడు ప్రతిఫలం ఇస్తాడని విశదీకరించారు. దేవుని చిత్తానుసారంగా ప్రయాణిస్తూ, విధేయత, విశ్వాసం, సేవాభావంతో ముందుకు సాగాలని, అప్పుడు మాత్రమే క్రైస్తవ సమాజం బలంగా నిలబడుతుందని బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు అన్నారు. క్రైస్తవ సమాజానికి దిక్సూచికగా నిలిచే ఈ మహోత్సవాలు విశ్వాసాన్ని బలపరచడంతో పాటు, వ్యక్తిగత మరియు సామాజిక మార్పుకు దోహదపడతాయని అన్నారు. దేవునిపై అచంచలమైన విశ్వాసంతో జీవిస్తే అన్ని ఆశీర్వాదాలు పొందవచ్చని, దేవుడు తన ప్రజలను ఎప్పటికీ విడిచిపెట్టడని పేర్కొన్నారు. దైవ నిర్ణయం ప్రకారం ప్రతి విశ్వాసి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. దేవుని చిత్తానికి విధేయత కలిగి, స్పష్టమైన గురితో ముందుకు సాగితేనే జీవితం సార్థకమవుతుందని వివరించారు. స్పష్టమైన గురితో జీవించడమే నిజమైన విజయం అని, ఆధ్యాత్మిక దిశలో సాగితేనే జీవితం సార్థకమవుతుందని రెవరెండ్ బి ప్రసాద్ వివరించారు. ప్రార్థన మానవ జీవితాలకు ఫలితాన్ని ఇస్తుందని, విశ్వాసంతో చేసే ప్రార్థనలు అనేక సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతాయని తెలిపారు.దేవుని ఆశ్రయించిన వారికి ఎల్లప్పుడూ మేలు కలుగుతుందని, కష్టకాలాల్లో ఆయన ఆశ్రయమే భద్రతనిస్తుందని చెప్పారు. తొలుత తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సంగీత బృందం ప్రత్యేక క్రైస్తవ గీతాలు ఆలపించారు.





### పెదకాకాని స్వస్తిశాలకు పెరిగిన భక్తుల తాకిడి

బైబిల్ మిషన్ మహోత్సవాలకు హాజరైన భక్తులు పెదకాకాని స్వస్తిశాలకు తరలి వెళ్లడంతో అక్కడ భక్తుల తాకిడి పెరిగింది. భక్తిశ్రద్ధలతో స్వస్తిశాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. మహోత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరు పెదకాకాని తోటకు వెళ్లడం, దేవునికి ప్రార్థించుట తరతరాలుగా వస్తున్న మంచి సంప్రదాయంగా ఉంది.

మహోత్సవాలకు ప్రముఖుల హాజరు

### మహోత్సవాలకు ప్రముఖులు హాజరు

బైబిల్ మిషన్ మహోత్సవాలకు సోమవారం నంబూరు వివిఐటి విశ్వవిద్యాలయం చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, కర్ణాటక చెందిన ఐపీఎస్ అధికారిని సంగీత, ఐఎఫ్ఎస్ అధికారిని రాధా, ఐ ఆర్ ఎస్ అధికారి వినయ్ కుమార్త హాజరయ్యారు. వారికి నిర్వాహకులు ఆశీర్వాద వచనాలు పలికారు.

## మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక సుల్తానాబాద్ లోని మార్తా గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈరే మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ కె.సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. మార్తా గ్రూపు విద్యాసంస్థల ఛైర్మన్ యనమల ఈశ్వర్ గారు మాట్లాడుతూ మన దేశ ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి ప్రధాన కారణం భారతదేశ రాజ్యాంగం.మహనీయులు అందించిన ఈ రాజ్యాంగం వల్ల భారతదేశం సర్వసత్తాక, సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించింది. అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవంగా జరుపుకొంటున్నాము అని అన్నారు. కార్యక్రమంలో మార్తా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ పి ఆదిలక్ష్మి, మేనేజర్ గిడ్యోను, కమలాకర్,ఎస్ రాజేష్, పాస్టర్ జాన్ సెల్విన్, కృపాదనం, నర్సింగ్ ట్యూటర్స్ నళిని, కార్తీక, నిర్మలా, అక్షా, అరుణ, అకౌంటెంట్ దేవర్ధనరావు తదితరులు పాల్గున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఐ వి ఎఫ్ శిబిరం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక బస్టాండ్ అవుట్ గెట్ ఎదురుగానున్న ఈ కన్వెన్షన్ లో నోవా హాస్పిటల్ ఐ వి ఎఫ్ హాస్పిటల్, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంయుక్తంగా సంతాన ఉత్పత్తి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. సంతానం కలగనివారి సమస్యలు తెలుసుకుని వాటి నివారణతో పాటు వైద్య సహాయం అందించారు. గత ఏడాది రోటరీ తరఫున నోవా హాస్పటల్ వారితో కలిసి ఏర్పాటు చేసిన క్యాంప్ కి వచ్చిన ఒక మహిళ నోవా హాస్పటల్ వారి వైద్య సహాయంతో ప్రెగ్నెన్సీ అవటం పట్ల డాక్టర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రనాథ్, కార్యదర్శి మల్లాది అర్జున్, సూర్యనారాయణ, నోవా హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భావనా ఋషి స్వామి కళ్యాణ మహోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామి అమ్మవార్లను కీలు గుర్రం వాహనంపై సహస్ర దివిటీల ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలీయ సంఘీయులు కాగడాలు చేతబట్టి ఊరేగింపులు పాల్గొన్నారు. సంఘ పెద్ద శ్రేష్ఠులు జొన్నాదుల కృష్ణ సత్యనారాయణ, జొన్నాదుల కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జొన్నాదుల మహేష్, అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు, ఆలయ చైర్మన్ చిన్నం హరిగోపాల్, ప్రధాన కార్యదర్శి పంచుమర్తి భాస్కర్, కమిటీ సభ్యులు జొన్నాదుల మదన్మోహన్, ఆకురాతి శ్రీనివాసరావు, తాడిపత్రి శ్రీనివాసరావు, గుంటి ధనలక్ష్మి, ఆలూరి శ్రీనివాసరావు తదితర పద్మశాలీయ సంఘీయులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో ఇద్దరికీ ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి- 1 గా పనిచేయుచున్న ఎస్ శైలజబాయి,ఆర్జెడి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేయుచున్న సాయి కృష్ణంరాజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రము పొందిన సందర్భంగా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి లింగేశ్వర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష, డీసీఈబి సెక్రటరీ ఏ తిరుమలేష్, ఎంఈఓలు ఖుద్దూస్, కె విజయభాస్కర్, షేక్ ఎండీ ఖాసీం కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## మంత్రి మనోహర్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. కూటమి పార్టీల నేతలకు, కార్యకర్తలకు, వీర మహిళలకు మరియు కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గార్డులు వందనం సమర్పించారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతలను అరికట్టడంతో పాటు ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ గంజాయి రహిత మండలం గా తీర్చిదిద్దడంలో వృత్తి పట్ల అంకితభావంతో కృషి చేస్తున్న ఎస్ఐ వెంకట రవిని పోలీస్ ఉన్నతాధికారులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ , ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశం సా పత్రాన్ని అందజేశారు . ప్రశంసా పత్రాన్ని అందుకున్న వెంకట రవిని పలువురు అభినందించారు.

## అక్రమ సంబంధం కేసులో వ్యక్తులు అరెస్ట్



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో ఈనెల 18న బిర్యానిలో నిద్ర మాత్రలు పొడిని కలిపి భర్తకు పెట్టి హత్య చేసిన సంఘటన పాఠకులకు విధితమే. భర్త లోకం శివ నాగరాజు ని మత్తులోకి వెళ్లాక భార్య లక్ష్మీ మాధురి , ప్రియుడు కొండవీటి గోపి , గోపి మిత్రుడు కంభంపాటి సురేష్ లు. మృతుడు లోకం శివ నాగరాజు ను ఇంటికి పిలిపించుకొని ,ముగ్గురు కలిసి హత్య చేసినట్టు అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు .కేసు దర్యాప్తు చేపట్టిన దుగ్గిరాల పోలీసులు విచారించగా నేరమును అంగీకరించడంతో అరెస్ట్ చేసినట్టు తెలిపారు . మృతుడు లోకం శివ నాగరాజు ,భార్య లక్ష్మి మాధురి , ఆమె ప్రియుడు కొండవీటి గోపి అతని స్నేహితుడు కంభంపాటి సురేష్ ను సీఐ ఏవి బ్రహ్మం ,ఎస్ఐ ఎస్ వెంకట. రవి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సకాలంలో పోలీసులు విచారించి వ్యక్తులను అరెస్టు చేసిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

## చినరావుతూ వాకర్స్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



తెనాలి, మేజర్ న్యూస్ : చినరావూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు జాతీయ జెండాకు వందనం సమర్పించారు. సొసైటీ అధ్యక్షులు, కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గుంటూరు కోటేశ్వరరావు, కిక్కుర్తి శ్రీనివాసరెడ్డి, జొన్నాదుల నరసింహారావు, బూర్ల నరసింహారావు, శిల్పి అక్కల వెంకటేశ్వర్లు, ఈపూరి సుబ్బారెడ్డిలు పేదలకు దుప్పట్లు అందించడానికి సహకారం అందించారు. కార్యక్రమంలో గంజి ప్రభాకరరావు, అప్పారావు, ఓంకార్ ప్రసాద్, దివి పురుషోత్తం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ గోపాలకృష్ణకు ఉత్తమ సేవా పురస్కారం



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి మండల తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. సోమవారం గుంటూరులో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పరిపాలనా సేవల్లో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు క్రమశిక్షణతో పాటు కార్యాలయ నిర్వహణలో ఆయన అత్యుత్తమ సేవలు అందించారు. ఇటీవల తెనాలి తహసీల్దార్ కార్యాలయ ఆధునీకరణతో ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా అధికారుల మన్ననలు పొందారు. తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా పురస్కారం అందుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

## నాటి త్యాగధనుల కృషి,శ్రమ, పట్టుదల,ఐక్యత దేశభక్తి ఫలితమే నేటి రాజ్యాంగం అమలు



పెదకూరపాడు మేజర్ న్యూస్ :నాటి త్యాగధనుల కృషి,శ్రమ, పట్టుదల,ఐక్యత,దేశభక్తి ఫలితమే నేటి రాజ్యాంగం అమలవుతుందని పెద్దకూరపాడు తహసిల్దార్ నీలి ధనలక్ష్మి అన్నారు. పెద్దకూరపాడులోని జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన జాతీయ జెండాను తహసిల్దార్ నీలి ధనలక్ష్మి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,మాజీ ఎంపీపీ గల్లా బాబురావు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులు,విలువలు ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలి.సత్యం,అహింస, సమానత్వంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడే సంకల్పమే నిజమైన దేశభక్తి అని అన్నారు. ప్రతి భారతీయుడి జీవితంలో గౌరవం,న్యాయం,అభివృద్ధి నిలవాలి.అటువంటి వెలుగొందే భారతదేశం కోసం మనమంతా కలసి ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, సంస్థ కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,కోఆర్డినేటర్ వెలుతోటి అనిల్ కుమార్,టిడిపి నేతలు షేక్ రఫీ,పఠాన్ షబ్బీర్, సత్తనపల్లి ఎల్ఐసి ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షులు మంచాల రమేష్,విలేజ్ రెవెన్యూ అధికారులు మట్టపల్లి సిలువ కుమార్ (లగడపాడు),పెరికల నాయుడమ్మ (పాడిబండ్ల),షేక్ హుస్సేన్ (లింగంగుంట్ల),బంకా రవికుమార్ (ముస్సాపురం), ఉదయలక్ష్మి (గారపాడు) కంచర్ల శ్రీకాంత్,(కంభంపాడు), షరాబంది( జలాలపురం), శాఖమూరి శ్రీనివాసరావు, బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,చెన్నంశెట్టి బాజీ,మల్లేశ్వరరావు,నరేష్ రాజేష్, గోగులపాటి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శరీరం దృఢంగా ఉంటుంది -డాక్టర్ నారదాసు రవిచంద్ర



దాచేపల్లి, మేజర్ న్యూస్: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని డాక్టర్ నారదాసు రవిచంద్ర అన్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం,కేసానుపల్లి గ్రామం లో డాక్టర్ నారదాసు నాగేశ్వరరావు 14వ వర్ధంతి సందర్భంగా మండల స్థాయిలో జరిగిన షటిల్ పోటీలు సోమవారం ముగిశాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం లో డాక్టర్ నారదాసు నాగేశ్వరరావు కుమారుడు డాక్టర్ నారదాసు రవి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సాధించిన రవిచంద్ర -రామకృష్ణ, రెండవ బహుమతి సాధించిన వాసు- మురళి, మూడవ బహుమతి సాధించిన అజయ్- విజయ్ లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను పోటీల నిర్వాహకులు డాక్టర్ రవిచంద్ర అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ... క్రీడల ద్వారా శరీరం దృఢత్వం గా ఉంటుందని, క్రీడల ద్వారా ఐక్యత కూడా వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, ఇటువంటి క్రీడాకారులకు గ్రామస్థాయి, మండల స్థాయిలలో జరిగే ఇటువంటి పోటీలు ప్రతిభ కనబర్చుకునేందుకు దోహదపడతాయని, క్రీడా శాఖ గ్రామీణ స్థాయి లో తరచూ పోటీలు నిర్వహించడం వలన మంచి ప్రతిభ గల క్రీడాకారులు తయారవుతారని రవి చెప్పారు. పోటీల్లో బెస్ట్ ప్లేయర్ గా ఎంపికైన అశోక్ కు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వినుకొండ సునీల్ కుమార్, కర్నాటి నాగేశ్వరరావు, నార్ల చెన్నయ్య, చెట్టిపోగు రాములు, చెట్టిపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

## అనకాడమీ సెంటర్లో మువ్వన్నెల జెండా రెపరెపలు



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : స్థానిక గోరంట్లలో అనకాడమీ సెంటర్, విదిశా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని పెంపొందింప చేసే దేశభక్తి గీతాలను ఆలపిస్తూ,జాతీయ జెండాకు వందనాల సమర్పించారు. అనకాడమీ సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులు తిరంగా యాత్రను నగర వీధుల్లో తిరుగుతూ ఈ దేశం కోసం,ఈ స్వేచ్ఛ స్వాతంత్రాలనుకు కారకులైన దేశ నాయకులను కీర్తిస్తూ,వారి ఆశయాలను తెలియపరుస్తూ, అవి మనం పాటించినట్లయితేనే వారికి ఘనమైన నివాళిని అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దిశా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కొమ్మినేని వెంకటేష్ మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవ యొక్క ప్రాసస్త్యాన్ని గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని ఇక్కడ రాజ్యాధినేత గానీ, ప్రభుత్వాధినేత గానీ వంశపారంపర్యంగా కాకుండా ప్రజలు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని భాగస్వామ్యం అవుతారన్నారు. ఈ గణతంత్ర ఉద్దేశ్యం భారత రాజ్యాంగ పీఠికలో గణతంత్ర అనే పదాన్ని చేరుస్తూ భారతీయులందరికీ ఒక స్ఫూర్తిదాయకంగా దీనిని వాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెడప్లస్ 15వ బ్రాంచ్ ప్రారంభం



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరులోని ఎంజి ఇన్నర్ రింగ్ రోడ్డు వినాయక బెస్ట్ ఫుడ్ పక్కన మెడ్ ప్లస్ ను బ్రాంచ్ మేనేజర్ చందు నాయుడు, ఫీల్డ్ సూపర్వైజర్ అంజి నాయక్ లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ చందు నాయుడు మాట్లాడుతూ మెడప్లస్ 15 బ్రాంచ్ ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లు స్థాపించనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 10 రాష్ట్రాల్లో 4,400 మెడ్ ప్లస్ స్టోర్లు ఉన్నాయన్నారు. ఔషధ తయారీ కంపెనీ నుంచి నేరుగా వస్తున్నందునే గరిష్ట చిల్లర ధర ఎం ఆర్ కన్న 80 శాతం తక్కువ ధరకే మందులను వినియోగదారులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఔషధాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడటం లేదన్నారు.



కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గేలా ఔషధ ధరలను అందరికీ అందుబాటులో ఉంచాలని లక్ష్యంతోనే ఎంఆర్ పి పై 50 నుండి 80 శాతం రాయితీ ఇస్తున్నట్లు చందు నాయుడు వెల్లడించారు. సొంత తయారీ కేంద్రాలు మెడ్ ప్లస్ కు ఉన్నాయని, మధ్యలో ఎలాంటి కమిషన్లు ఇతర ఖర్చులు ఉండవని, దీంతో తక్కువ ధరకే మందులు విక్రయించే వెసులుబాటు కస్టమర్లకు ఉంటుందన్నారు. ప్రజలకు అధికంగా ఉపయోగపడే దాదాపు 80 శాతం మందులు మెడ్ ప్లస్ ద్వారా తక్కువ ధరలో అందుబాటులో తెచ్చామన్నారు. ఫీల్డ్ సూపర్వైజర్ అంజి నాయక్ మాట్లాడుతూ మెడ్ ప్లస్ రాయితీ ఔషధాల కోసం రూ. 50 చెల్లించి సభ్యత్వం తీసుకున్నవారు ఎక్కువ మంది ఉన్నారన్నారు. నగర ప్రజలు మెడ్ ప్లస్ స్టోర్ కి విచ్చేసి మీకు కావాల్సిన అన్ని మందులను తీసుకొని డబ్బులు ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడ్ ప్లస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన నాయకుల స్ఫూర్తితో గుంటూరు నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు చేపట్టడానికి కృషి చేస్తామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీలాలతో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జిన్నాటవర్ సెంటర్లలో జాతీయ జెండా ఆవిష్కరణ, హిమని సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహానికి, జిఎంసి ప్రధాన కార్యాలయంలో బాబు రాజేంద్ర ప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, విధుల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులు, కార్మికులు, సచివాలయ కార్యదర్శులకు ప్రశంశా పత్రాలను అందించారు. కమిషనర్ మాట్లాడుతూ 1947 ఆగస్ట్ లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చి దేశం గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం నాటి త్యాగధనుల కృషేనన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.





# నరసరావుపేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– పలు ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట మేజర్ న్యూస్ :**నరసరావుపేట పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవా డ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి దేశానికి సేవ లందించిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిం ద్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, స్వేచ్ఛలు, బాధ్య తలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగా మనకు ఈ స్వేచ్ఛ లభించిందని, ఆ త్యాగాలను స్మరించుకుంటూ యువత దేశ సేవలో ముందుకు రావాలని అన్నారు. తదుపరి ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిం చిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడ మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొని, పట్టణ అభివృద్ధికి అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పారి శుధ్యం, త్రాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అనంతరం నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొ న్న ఎమ్మెల్యే, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు వేగంగా అమలు కావాలని అధికారులకు సూచించారు. రైతులకు సాగునీరు, పంటలకు మద్దతు ధరలు, గ్రామీణ ఉపాధి పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. తరువాత జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని వైద్యులు, నర్సులు, సిబ్బందిని అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆసుపత్రుల్లో సదుపాయాలు మరింత మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ప్రజారోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించా లని కూడా సూచించారు. పల్నాడు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినో త్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, జిల్లా ఎస్ పి బి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద బాబు పాల్గొని పోలీస్ పరేడ్‌ను తిలకించారు. క్రమశిక్షణతో నిర్వహించిన పరేడ్ ను అభినందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అభినందనీయ మని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, పోలీస్ శాఖకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ పాల్గొని పార్టీ జెండా ఎగురవేశారు.రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ నియోజకవర్గం కార్యాలయం లో కెక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తెలుగుదేశం పార్టీ ముందుండాలని, ప్రజలకు అండగా నిలవడమే పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.



## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వీరాచారి

**వినుకొండ మేజర్ న్యూస్:** ఈ రోజు తలార్లపల్లి గ్రామం లో సచివాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి జాతీయ పతాక ఆవిష్కరణ లో పాల్గొని గణతంత్ర దినోత్సవ ఆవశ్యకత ను,ప్రజలు రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి,సచివాయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ పెద్దలు కోటిరెడ్డి,తులసీరావు, అబ్బిరెడి, యలమంద,గురవారెడ్డి, కృష్ణయ్య ,పెద్దిరాజు, గోపి, మణికంఠ పాల్గొన్నారు..

## విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్‌కి అవార్డు



**గురజాల మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ అకౌంట్స్ విభాగంలో విశిష్ట సేవలు అందించిన ఎం కొండలు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు గురజాల ఈఆర్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ఆయన గణతంత్ర వేడుకల సందర్భంగా పలనాడు జిల్లా సూపర్నెంట్ ఇంజనీర్ ఎస్ఇ విజయ్ కుమార్ చేతుల మీదుగా నాన్ మానిటరీ పురస్కారాన్ని స్వీకరించారు విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావానికి గాను ఈ గౌరవం దక్కింది.

## వినుకొండ తాసిల్దార్ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవం వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు వినుకొండ తహసిల్దార్ కార్యాలయంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించటమైనది. కార్యక్రమంలో ఎస్. సురేష్, తహశీల్దారు మురళీధరరావు, డిప్యూటీ తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.




## మంగళగిరి మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్‌ను పరామర్శించిన మంత్రి లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుంటున్న మంగళగిరి మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఆత్మకూరులో నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం.. కొమ్మా సుకుమార్, కుటుంబ సభ్యులతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొమ్మా సుకుమార్ ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్యతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అవయవదానంతో ఆరుగురికి కొత్త జీవితం

**– అమర్ బాబు కుటుంబం స్ఫూర్తిదాయక నిర్ణయం – కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అవయవదానంతో ఆరుగురికి కొత్త జీవితాన్ని అందించిన అమర్ బాబు కుటుంబ నిర్ణయం స్ఫూర్తిదాయకమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం రమేష్ హాస్పిటల్‌లో తెనాలికు చెందిన అమర్ బాబు రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అవ్వటంతో అవయవదానం చేయటానికి ముందుకు రావటంతో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరులతో మాట్లాడుతూ అమర్ బాబు సంఘటన సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి అని, తెనాలి మండలం పినపాడు గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మ కుమారుడు పెరుగు అమర్ బాబు 22 ఏళ్లకే రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారని, తెనాలీ నుంచి రమేష్ హాస్పిటల్‌కు తీసుకువచ్చినా ఆయన ప్రాణాలను కాపాడలేకపోయామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే, హాస్పిటల్ వైద్యులు మరియు కౌన్సిలింగ్ బృందం అవయవదానం ద్వారా మరికొందరి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని కుటుంబ సభ్యులకు వివరించగా, ఎలాంటి సందేహం లేకుండా అత్యంత సహృదయంతో అమర్ బాబు అవయవాలను దానం చేయడానికి కుటుంబం ముందుకు రావడం అత్యంత అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అమర్ బాబు రెండు కిడ్నీలు, ఒక హార్ట్, ఒక లివర్ మరియు రెండు కార్నియాలు మొత్తం ఆరు అవయవాలు విజయవంతంగా ట్రాన్స్ప్లాంట్ చేయబడుతున్నాయని, ఈ అవయవదానం ద్వారా ఆరుగురికి కొత్త జీవితం లభించనుండటం నిజంగా అద్భుతమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. తమ కుమారుడిని శారీరకంగా కోల్పోయినా, అతని జీవితం మరికొందరిలో కొనసాగాలని భావించి ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న కోటేశ్వరమ్మ గారు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి మనస్ఫూర్తి త్యాగం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. అమర్ బాబు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన అవయవాలు పొందిన వారు జీవితాంతం ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆరుగురి జీవితాల్లో అమర్ బాబు సజీవంగా నిలిచిపోతారని, ఈ మొత్తం ప్రక్రియలో కుటుంబానికి ధైర్యం చెప్పి, సరైన కౌన్సిలింగ్ అందించి, అవయవదానాన్ని సక్రమంగా నిర్వహించిన రమేష్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అవయవదానం అనేది అనేక జీవితాలకు వెలుగునిచ్చే మహత్తర ప్రక్రియ అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ఉత్తమ సేవా పతాకాన్ని జీఎంసీ ఏసీ చల్లా ఓబులేసు



**గుంటూరు మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సేవా పతాకాన్ని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు అందుకున్నారు. వేడుకల్లో జిఎంసి నుండి కొల్లి లక్ష్మీ నాసరయ్య (ఏఈ), జి.ఇస్సాక్ (ఎస్ఎస్), ఎం.అరుణ (ఎస్ఎ), పి.సాగర్ (పిహెచ్ వర్కర్), కె.రవిచంద్ర (ఎలక్ట్రీషియన్ ), సిహెచ్.రవి (వాటర్ సప్లై వర్కర్)లకు కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వారిని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అభినందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు లు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పడవల మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కమిషనర్ అలీమ్ బాషా జాతీయ జెండాను ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్ బాషా పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

**ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్ లో...**

నగరంలోని ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్లు వెంకటేశ్వరరావు, హనుమంతు, యు రవి, బి వెంకటేశ్వర్లు తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఆత్మకూరు లో...**

మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి నిర్మల ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ జాన్ పాల్, ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సౌందరి, స్నేహ మహిళా మండలి అధ్యక్షురాలు వల్లభనేని వాణి, వల్లభనేని భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఏ.ఎం విద్యా సంస్థలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక ఎం.ఏ.ఎం గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావర ణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎం.ఏ.ఎం విద్యా సంస్థల చైర్మన్, పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు మానవతా స్వచ్ఛంద సంస్థ (నరసరావుపేట) చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉంది. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సామాజిక సేవలో కూడా ముందుం డాలి. రెడ్ క్రాస్ మరియు మానవతా సంస్థల ద్వారా మేము చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో విద్యార్థులు సమాజ హితం కోసం పాటుపడాలి" అని పిలుపునిచ్చారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంచినేని ప్రసాద్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం విద్యార్థి దశ నుంచే అలవడాలని పేర్కొన్నారు. ఎన్‌సిసి ఆఫీసర్ జై శంకర్ ఆధ్వర్యంలో క్యాడెట్లు నిర్వహించిన పరేడ్ మరియు గౌరవ వందనం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమం చివరలో మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఘనంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్** :పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 62వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా షేక్ జానీ సైదా మాట్లాడుతూ గోనుగుంట్ల కోటేశ్వరరావు పార్టీ కోసం నిరంతరం కష్టప డుతూ ఉంటారని, రాష్ట్ర లో ఏ కార్యక్రమానికి పార్టీ పిలుపునిచ్చిన వారు ముందుంటారని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అవరోధించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన బాబు నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, టిడిపి నాయకు లు కొట్టా కిరణ్, షేక్ మి రావలి,మన్నన్ షరీఫ్, తిరుమల కొండ నరసింహారావు, పొనుగోటి శ్రీనివాసరావు, వీరయ్య చౌదరి, పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, మాబు, మహిళా నాయకులు కనుమూరి లక్ష్మి కోసూరు రాధిక ఉడతా రాజ్యలక్ష్మి, లక్ష్మి తదిత రులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐజీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఐజీ పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐజీ మేనేజర్ హిమంతరావు, లైజనింగ్ ఆఫీసర్ సీఐ వినోద్ కుమార్, వెల్ఫేర్ ఆర్ ఐ సురేష్, పోలీస్ స్టాప్, ఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిడబ్ల్యుడి పాఠశాలలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక లింగంగుంట్ల లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిడబ్ల్యుడి స్కూలు నందుసోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కృష్ణం శెట్టి గోవిందరావు పాల్గొని జెండా వందనం ఆవిష్కరించారు. అనంతరం వందేమాతర గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జాతీయ నాయకుల వేషధారణలు మరియు ఎన్.సి.సి విద్యార్థుల కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. జనసేన పార్టీ మండల అధ్యక్షులు కృష్ణం శెట్టి గోవిందరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యే దేశాభివృద్ధికి మూలమని, ప్రతి విద్యార్థి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. మన రాజ్యాంగం ప్రపంచంలో నే అతి పెద్దదని, ప్రజల సంక్షేమమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని గౌరవించ డం ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశభక్తుల ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసర చన పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెం ట్స్ అండ్ పేరెంట్స్ అండ్ హెచ్ ఎం సార్ స్కూల్ టీచర్స్ లాగే గ్రామ పెద్దలు జనసేన పార్టీమండల అధ్యక్షులు కిష్టంశెట్టి గోవింద రావు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రాజశేఖర్ హెచ్ఎం ప్రజా మూర్తి టీచర్స్ కోటేశ్వరమ్మ, పాల్గొన్నారు.

## 75త్యాళ్ళూరు హైస్కూల్ విద్యార్థినికి కలెక్టర్ ప్రసంశలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా నర్సరావుపేట కలెక్టరేట్ లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.దివ్యశ్రీ "మై ఇండియా మై ఓటు" గురించి అద్భుతంగా ప్రసంగించి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మరియు ఇతర అధికారులు ప్రసంశలు పొందింది.జిల్లా స్థాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన డిబేట్ పోటీల్లో కె. దివ్యశ్రీ ప్రథమ స్థానం సాధించిన సంగతి తెలిసిందే,దివ్యశ్రీకి శిక్షణ ఇచ్చిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులను హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి,ఎస్.ఎంసీ చైర్మన్ జీ. హనుమంతరావు, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం గణతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జిల్లా పార్టీ షేక్ జానీ సైదా , నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఆంధ్రప్రదేశ్ గంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు పాల్గొని 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా షేక్ జానీ సైదా మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణ త్యాగమే మన స్వేచ్ఛాయుత జీవితం అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం మన రాజ్యాంగాన్ని అమలు పరుచుకుని మన దేశానికి ఒక దిశా నిర్దేశాన్ని చూపిన రోజే గణతంత్ర దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర రావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్దన్ బాబు నరసరావు పేట పట్టణ టిడిపి అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ టీడీపీ నాయకులు కొట్టా కిరణ్,మన్నాన్ షరీఫ్,పునుగోటి శ్రీనివాసరావు, తిరుమల కొండ నరసింహారావు మహిళా నాయకురాలు కనుమూరి లక్ష్మి , కోసూరి రాధికా, ఉడతా రాజ్యలక్ష్మి, పారా లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎమ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ ఉప కుల పతి ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ సమగ్రతను పరిరక్షించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సిక్కిం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఐదేళ్ల సీనియారిటీ పూర్తి చేసుకున్న ఉద్యోగులను సత్కరించారు. యూనివర్సిటీ ఎన్ సీ సీ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ డీన్ డాక్టర్ వినాయక్, డైరెక్టర్లు గురుదీప్ సింగ్, అనూప్ సింగ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 'శ్రీ మోఖమాటం వెంకటేశ్వరరావు మెమోరియల్ టి -20 లీగ్'



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు గారి 4వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన "శ్రీ మోఖమాటం వెంకటేశ్వరరావు మెమోరియల్ టి -20 లీగ్" గుంటూరు నగరంలో ఘనంగా ముగిసింది. ఎస్ ఎస్ జంబో సీసీ జీడీ సి ఏ అనుబంధ క్లబ్ ఆధ్వర్యంలో, నిర్వాహకులు సింగరాజు లక్ష్మీకాంత్ నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఏపీ సి ఎస్ ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జట్టు విజేతగా నిలవగా, ఏ సి ఏ అనుబంధ క్లబ్ జీపీఎంసీసీ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ. 1,00,000 నగదు బహుమతి ట్రోఫీని స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు సతీమణి మోఖమాటం మహాలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. రన్నరప్ జట్టుకు రూ. 50,000 నగదు బహుమతి, ట్రోఫీని జీడీసి ఎ అధ్యక్షులు చుక్కపల్లి రాకేష్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సింగరాజు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ, తాను ఇప్పటివరకు 500కి పైగా క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించి "500 నాట్ ఔట్" గౌరవాన్ని పొందడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్వర్గీయ మోఖమాటం వెంకటేశ్వరరావు పేరు మీద ఈ టోర్నమెంట్ నిర్వహించడం తనకు అపారమైన సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం మన మధ్య నుంచి విడిచిపోయిన వెంకటేశ్వరరావు దూరదృష్టి గల నాయకుడిగా, అత్యుత్తమ పరిపాలకుడిగా తన నిజాయితీ, అంకితభావం, నిస్వార్థ సేవలతో అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. క్రికెట్ క్రీడ అభివృద్ధి, ప్రోత్సాహానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఆయన ఆదర్శాలు, నాయకత్వ లక్షణాలు, ఉత్తమతపై ఉన్న నిబద్ధత నేటికీ మమ్మల్ని మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని, ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా క్రికెట్ క్రీడ అభివృద్ధికి మరిన్ని యువ నిర్వాహకులు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోఖమాటం మహాలక్ష్మి, జీడీసి ఎ అధ్యక్షులు చుక్కపల్లి రాకేష్, కార్యదర్శి శ్రీధర్, కౌన్సిలర్ ఎన్. శివరామకృష్ణ, ఇతర ప్రముఖులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజశేఖర్ నాయక్‌కు ఉత్తమ అధికారిగా జిల్లా స్థాయి ప్రశంస..!




వెల్దుర్తి మేజర్ న్యూస్ : వెల్దుర్తి మండల తహసిల్దార్ & మండల మెజిస్ట్రేట్ రాజశేఖర్ నాయక్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ అధికారిగా ఎంపికై సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధ్యతాయుతంగా సేవలందించినందుకు ఈ గౌరవం దక్కడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల టిడిపి సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు రాజశేఖర్ నాయక్‌ను అభినందించారు. అలాగే రాబోయే రోజుల్లో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆయన కోరారు.

## అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణకు ఎస్పీ ప్రశంసా పత్రం



మంగళగిరి, మేజర్ న్యూస్: తిరుపతి పోలీస్ శిక్షణ కళాశాల గ్రౌండ్ లో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనర్, అథ్లెటిక్స్ కోచ్ గా పనిచేస్తున్న మంగళగిరికి చెందిన పి వి ఎస్ బి సత్యనారాయణ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఎస్పీ కే సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణలో భాగంగా తిరుపతి కళ్యాణ్ డ్యాం లోని పోలీస్ శిక్షణ కళాశాల నందు శిక్షణ పొందుతున్న 598 ఎస్ టి సి పిసి సివిల్ కానిస్టేబుల్స్ కు ఫిజికల్ ట్రైనర్ గా అథ్లెటిక్ కోచ్ పీ వీ ఎస్ బి సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. కోచ్ సత్యనారాయణ తమ కళాశాలలో శిక్షణ పొందుతున్న నూతన కానిస్టేబుల్స్ కు ఎంతో అత్యుత్తమమైన శిక్షణ ఇస్తూ వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శిక్షణ కళాశాల వైస్ ప్రిన్సిపల్, డి.ఎస్.పి శ్రీనివాస్ సిబ్బంది సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

## కానుకమాత తిరునాళ్ల సందర్భంగా ఎడ్ల పందేల ప్రారంభం



రెంటచింతల మేజర్ న్యూస్: రెంటచింతల కానుకమాత 176వ తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని రైతు కమిటీ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందెలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎడ్ల పందేల ప్రారంభాన్ని లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, రైతులు, కమిటీ సభ్యులు సంప్రదాయాలను కాపాడుతూ ఈ విధమైన క్రీడలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుల ఐక్యత, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించే ఎడ్ల పందేలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ఎడ్ల పందేల్లో పాల్గొన్న రైతులను, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టి జె పి ఎస్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: టి జె పి ఎస్ కళాశాల లో ఈరోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థి పి గోపాల్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మరచిపోలేని మధుర జ్ఞాపకాలు ఉండేది విద్యార్థి దశలోనేనని, ఎన్ని సంవత్సరాలు గడచినప్పటికీ మధురమైన అనుభూతులు, చెరగని సుగంధాలు మన స్నేహాలు అని చెప్పారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె వి బ్రహ్మం మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు పాలుపంచుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థి పి గోవర్ధన్ కృష్ణ కళాశాల కు వాటర్ ప్లాంట్ వితరణ చేశారు. కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పోలిశెట్టి జ్ఞాన్ దేవ్, ఉపాధ్యక్షులు యం రాధా కృష్ణ, కార్యదర్శి చక్కా అధిపతి రావ్, కోశాధికారి కె శ్రీనివాస రావ్, సంయుక్త కార్యదర్శి వెంకట నరసింహారావు మరియు కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే అభివృద్ధి సాధ్యం

– మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తన వంతు బాధ్యతతో వ్యవహరించాలని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు...సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ యార్డ్ కార్యదర్శి ప్రభారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జవ్వాది కిరణ్ చంద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశాన్ని నిలబెట్టే పునాది రాజ్యాంగమేనని, దాని విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ ఐక్యత, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య స్ఫూర్తి మరింత బలపడేలా ప్రతి పౌరుడూ కృషి చేయాలని పిలుపునిచ్చారు....రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా సాగుతున్నాయని జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, మౌలిక వసతులు, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు, ఆధునిక మార్కెట్ సదుపాయాలు, రైతు సంక్షేమ పథకాల అమలుతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పరిశ్రమల అభివృద్ధి, రహదారులుమౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, నిరంతరం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎంతగానో శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, యార్డ్ ఈవో, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న... ద్రోణాచారి అవార్డు గ్రహీత కోనేరు. అశోక్



పొన్నూరు, మేజర్ న్యూస్: స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి (హై స్కూల్ స్థాయి) అన్‌రేటెడ్ చెస్ పోటీలు నిర్వహించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ షేక్ బాజీ బాషా తెలిపారు. మార్నింగ్ సెషన్ పోటీలను పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్ బాబు ప్రిలిమినరీ పోటీలను ప్రారంభించారు. ఓపెన్ కేటగిరీలో గోగినేని. ముక్తరత్, బాలికల కేటగిరీలో బోయినపల్లి. కుందన మైత్రి విజేతలుగా నిలిచి ఓపెన్ విభాగంలో ఎన్. కార్తికేయ ద్వితీయ స్థానం, కార్తీక్ సాయి విహాన్ తృతీయ స్థానాలను సాధించారు. బాలికల విభాగంలో ఎం. వైష్ణవి ద్వితీయ స్థానం, గోగినేని విశిష్ట తృతీయ స్థానంలో గెలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు. అశోక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో పుట్టిన ఈ పురాతన క్రీడపై మక్కువ పెంచుకుని నిరంతరం సాధన చేస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని అన్నారు. పోటీలకు హాజరైన క్రీడాకారులకు, వారి తల్లిదండ్రులకు ఆటను మెరుగుపరుచుకునేందుకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు చల్ల రవీంద్ర రాజు , లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్. రఘునాథ్ , టోర్నమెంట్ అడ్వైజర్ ఆకుల సాంబశివరావు , టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎస్.కే. బాజీ బాషా , పొన్నూరు చెస్ అకాడమీ అధ్యక్షులు గంగరాజు మురళీకృష్ణ , లయన్స్ క్లబ్ ట్రెజరర్ పి. త్రినాథ్ గుప్త , రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జి.ఎం.ఎస్. గుప్త , ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ కీర్తి, డాక్టర్ దినేష్ గూడపాటి తదితరులు పాల్గొని క్రీడాకారులకు నగదు బహుమతులు పతకాలను అందజేశారు.

## రక్తదానంతో థలసీమియా ఫ్రీ అమరావతి లక్ష్యం



మంగళగిరి, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్సరి ఇస్లామిక్ సెంటర్, కంపానియన్ షిప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో థలసీమియా బాధిత పిల్లల కోసం సోమవారం నగరంలోని నిడమర్రు రోడ్డు లో గల మజీద్ ఏ అన్సరీ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్సరి ఇస్లామిక్ సెంటర్ కమిటీ సభ్యుడు సిలార్ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగానికి ప్రధాన శిల్పి అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటు, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదరభావం అనే మౌలిక విలువలను అందించిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు నాలుగు వేలకు పై చిలుకు బ్లడ్ యూనిట్స్ అందించి థలసీమియా పిల్లల జీవితాల్లో వెలుగు నింపిన కంపానియన్ షిప్ సంస్థ సేవానిరతిని, నిబద్ధతను మస్జిద్ నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. థలసీమియా అనేది జన్యుపరమైన రక్త వ్యాధి అని, ఈ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు జీవితాంతం నిరంతర రక్త మార్పిడి తప్పనిసరి అని కంపానియన్ షిప్ బ్లడ్ డొనేషన్ డైరెక్టర్ అబ్దుల్ కలాం తెలిపారు. రక్తదానం ఈ పిల్లలకు కేవలం వైద్య సహాయం మాత్రమే కాకుండా జీవనాధారం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపానియన్ షిప్ అంబాసిడర్ అబ్దుల్ ముఖీత్ మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని, గత ఐదు సంవత్సరాలుగా కంపానియన్ షిప్ సంస్థ గణతంత్ర దినోత్సవం, స్వతంత్ర దినోత్సవం వంటి జాతీయ పర్వదినాల్లో రాష్ట్రవ్యాప్తంగా థలసీమియా బాధిత పిల్లల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రక్తదానం ద్వారా థలసీమియా ఫ్రీ అమరావతి దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదరసా ప్రిన్సిపాల్ అబ్దుల్ అలీం, అన్సరి మస్జిద్ ఇమామ్ అబ్దుల్ మాబుద్, షబ్బీర్, రఫీ, మదరసా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రకృతి వ్యవసాయ విభాగానికి నాలుగు ప్రశంసా పత్రాలు



వినుకొండ మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 26.01.2026 సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రకృతి వ్యవసాయ విభాగానికి నాలుగు ప్రశంసాపత్రాలు రావడం జరిగింది. జిల్లాలో రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, జిల్లాలోని గ్రామ సంఘాల్లోని మహిళలతో 365 రోజులు కిచెన్ గార్డెన్స్ వేయించడం, ఎటువంటి రసాయన పురుగుమందులు లేని ఆహారం ప్రజలకు అందించడంలో కృషి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు అధికారిణి కె.అమల కుమారికి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. జనవరి 26 అమల కుమారి పుట్టినరోజు కావడం విశేషం. జిల్లాలో 60 బ్యాచ్ లలో2800 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి,180 బ్యాచిలలో9500 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం మండల సమైక్యలు, గ్రామ సమైక్యలలోని సభ్యులకు శిక్షణ ఇవ్వడం, జిల్లాలోని రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ఈ వి భాగానికి సంబంధించి జిల్లా శిక్షకులు టి. సైదయ్య కు ప్రశంసా పత్రం ఇవ్వడం. దుర్గి మండలం ధర్మవరం గ్రామంలో ఉత్తమ సేవలు ప్రకృతి వ్యవసాయ విభాగంలో అందించిన ప్రసన్న లక్ష్మి కి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రానికి ప్రశంసాపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నందకుమార్, అప్పలరాజు, సౌజన్య, మేరీ, యల్లనూరి హనుమంతరావు, అబ్బూరి శివలక్ష్మి, తిరుపతిరావు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జండా ఎగరవేశారు. అనంతరం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన పూర్వీకులు పెద్దలు శ్రమతో, తమ కష్టం తోటి తీసుకువచ్చిన స్వాతంత్రాన్ని ఈ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పునాదులు వేసింది ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, స్వాతంత్రాన్ని ఇవాళ మనం జరుపుకుంటున్నామంటే చాలా గొప్ప విషయం, ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి మన భావితరాలకు ఈ గొప్పతనాన్ని తెలియపరిచి, పెద్దలు చెప్పిన ప్రతి విషయంలో ఎంతో గొప్పతనం నిండి ఉంటాయి అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా.. మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు. స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ నందు జండా ఎగరవేసిన



పిడుగురాళ్ల , మేజర్ న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసిన సీఐ వెంకట్రావు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు సీఐ వెంకట్రావు, ఎస్ ఐ శివ నాగరాజు, ఏఎస్ఐలు, పోలీసులు, హోంగార్డ్ లు, కొబ్బరికాయలు కొట్టి నమస్కరించారు. అనంతరం సీఐ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ సీఐ వెంకట్రావు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. 77వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా, పోలీస్ అధికారులు విద్యార్థులకు జాతీయ జెండా గౌరవం, రాజ్యాంగ విధివిధానాలు, చట్టాలపై అవగాహన దేశభక్తితో, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం, ట్రాఫిక్ నిబంధనలు, ఐ స్ అండ్ ఇయర్స్ (కళ్ళు అండ్ చెవులు) వంటి భద్రతా కార్యక్రమాలపై నిఘా ఉంచడంపై విద్యార్థులకు అవగాహన కల్పిచారు. జాతీయ జెండాను గౌరవించడం, జాతీయ గీతాన్ని పాడుతున్నప్పుడు పాటించాల్సిన క్రమశిక్షణ గురించి విద్యార్థులకు వివరిచారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక ప్రాముఖ్యతను, మన హక్కులు, విధులను తెలియజేచారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయడం కళ్ళు అండ్ చెవులు పథకం వంటి విషయాలపై అవగాహన కల్పిశేచారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ.. పోలీస్ స్టేషన్లలో జరిగే ఈ కార్యక్రమాలు విద్యార్థులలో దేశభక్తిని, బాధ్యతను పెంపొందించడానికి, పోలీసులతో సత్సంబంధాలను ఏర్పరచుకోవడానికి సహాయపడతాయిఅన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పిడుగురాళ్ల,మేజర్ న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు పిల్లి చెన్నారావు మాట్లాడుతూ.. మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించిందని, అందుకే ప్రతి ఏటా జనవరి 26 ను మనం ఎంతో గర్వంగా జరుపుకుంటామని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం, న్యాయానికి సజీవ సాక్ష్యం, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన రోజు అన్నారు. ఈ సందర్భంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాచవరంలో ప్రత్యేక గ్రామసభ

మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మేజర్ గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగిందని పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కే కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమం మేజర్ గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కె కోటేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రత్యేక గ్రామసభలో గ్రామానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు, అవసరమైన పనులను ఈ గ్రామసభలో తీర్మానం చేసి ఆ పనులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు, పుసులూరి రామయ్య, టిడిపి ఎస్టీ సెల్ నియోజకవర్గం నాయకులు కావాటి కోటేశ్వరావు, జనసేన మండల నాయకులు ఒంటరి హనుమంతరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తెనాలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

తెనాలి, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం తెనాలిలో ఘనంగా నిర్వహించారు. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండాను కార్యాలయం ఏవో శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. కార్యాలయం డిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను కమీషనర్ రామ అప్పలనాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను సూపరింటెండెంట్ వెంకట శివప్రసాద్ ఆవిష్కరించారు. తెనాలి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సీడీపీవో విజయా గౌరి జాతీయ జెండాను ఎగురవేశారు. పలువురు సూపర్వైజర్లు, అంగన్వాడీలు, సిబ్బంది పాల్గొన్నారు. పలు అంగన్వాడీ కేంద్రాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

## నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పౌజు సేవ



మాచవరం, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి 70వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా మంగళవారం పౌజు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి హంసవత్ రాము నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 70 కళ్యాణ మహోత్సవానికి నరసింహ స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు.

## భారతదేశ సార్వభౌమత్వాన్ని, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం.



వినుకొండ మేజర్ న్యూస్: కుల మత ప్రాంత భాషా భేదాలు లేకుండా అందరికీ సామాజిక ఆర్థిక రాజకీయాలలో సమాన అవకాశాలు కల్పించే విధంగా పాటుపడుతాం. భారత కమ్యూనిస్టు పార్టీ పల్నాడు జిల్లా సమితి.వినుకొండ: భారతదేశ సర్వసత్తాక సార్వభౌమత్వాన్ని, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు పలనాడు జిల్లా వినుకొండ సిపిఐ కార్యాలయం పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ1949 నవంబర్ 26వ తేదీ నాటికి ఏర్పాటైన రాజ్యాంగం 26 జనవరి 1950లో మన దేశంలో అమల్లోకి వచ్చిందని ఆనాటి నుంచి ఈనాటి వరకు మనం రాజ్యాంగ పీఠికలో వ్రాసుకున్నటువంటి ప్రజల హక్కులు, సామాజిక ఆర్థిక రాజకీయాలలో పౌరులు అందరూ పూర్తి న్యాయాన్ని పొందలేకపోతున్నారని దేశంలో పోగవుతున్న సృష్టించబడుతున్న సంపద పేద ప్రజలకు అందడం లేదని ప్రజలందరూ సమాన న్యాయం హక్కులు పొందటంలో పూర్తిగా అన్యాయం జరుగుతోందని ఆయన అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్రోద్యమంలో ఆవిర్భవించి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిందని స్వాతంత్ర్యం అనంతరం ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమ సమాజ స్థాపన కోసం కృషి చేస్తుందని భూమి కోసం భుక్తి కోసం బడుగు జీవుల విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిందని పేద ప్రజలకు లక్షలాది ఎకరాల భూములు పంపిణీ చేసిందని పీడిత తాడిత దళిత బలహీన వర్గాలకు కార్మికులకు రైతాంగానికి అండగా నిలిచి వారి హక్కులకై పోరాడుతోందని ఆయన అన్నారు. అధికారంలో ఉన్న పాలకులు సాధించుకున్న హక్కులను కాలరాయడానికి కులమత అంతరాలను సృష్టిస్తూ మతోన్మాదాన్ని ప్రజల్లో మత్తుమందులా ఎక్కిస్తూ ప్రజల మధ్య అంతరాలను సృష్టిస్తు పదవులను కాపాడుకుంటున్నారని పేదవాడు మరింత పేదవాడిగా, బలవంతుడు కోటీశ్వరుడు పెద్దపెద్ద కార్పొరేట్ శక్తులుగా లక్షల కోట్లు అర్జించేవారిగా తయారవుతున్నారని ఇటువంటి ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ప్రజలందరికీ సామాజిక ఆర్థిక రాజకీయాలలో పూర్తి న్యాయం జరిగేలా సమసమాజ స్థాపన కోసం పోరాడుతుందని ఆయన అన్నారు. ముందుగా దేశ పౌరులుగా ఈ దేశ రక్షణ కోసం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని రాజ్యాంగ పీఠిక లోని అంశాలు అమలు జరిగే విధంగా దేశ పౌరులకు రక్షణగా నిలబడతామని "ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు మాజీ చైర్మన్ సంద్రపాటి సైదా, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, కార్యవర్గ సభ్యులు రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జునరావు, షేక్ కిషోర్, షేక్ నబీ సాహెబ్, లక్ష్మానాయక్, సోదాల సాంబయ్య, షేక్ మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, నక్కా శ్రీదేవి, షేక్ హుస్సేన్ వెంకటేశ్వర్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ నిరుద్యోగి రణభేరి కొలువులకై కొట్లాడుదాం రండి



వినుకొండ మేజర్ న్యూస్: ఈరోజు జూ× ఆఫీస్ వినుకొండ శివయ్య భవనంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 30వ తారీకు విజయవాడలో జరుగుతున్న నిరుద్యోగి రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ వినుకొండ ఏరియా కార్యదర్శి దారి వేముల మరీ బాబు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి యువతకు మేము అధికారంలోకి రాగానే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి అలాగే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల అవకాశాలు ఇవ్వటంలో నిరుద్యోవృద్ధి ఇవ్వటంలో విఫలం చెందిందని జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నదని జాబ్ అయితే లోకేష్ బాబు కి మంత్రి పదవి రూపంలో వచ్చింది కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి యువతకు మాత్రం ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి రాష్ట్ర ప్రభుత్వం శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి, ఎన్నికల హామీ మేరకు వాలంటీర్లను కొనసాగించాలి, వారికి పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలి, జూనియర్ డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి, నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలి, ఏపీ బీహార్ ఎస్ ఎస్ లో పనిచేసిన నిరుద్యోగులకు న్యాయం చేయాలి, రేషన్ వాహనాల్లో తొలగించిన నిరుద్యోగులకు న్యాయం చేయాలి, ఏపీ గ్రామ వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలి, నూతన పరిశ్రమలు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ నెల 30 వ తారీకు విజయవాడ నగరంలో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు." ఈ కార్యక్రమంలో నాఖ హుస్సేన్, భాష, మస్తాన్, సుభాని, నల్లబోతుల శీను, నక్క జ్యోతి, భాస్కర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ నందు పదివేల మంది పైన క్రియాశీలక కార్యకర్తలు.



తాడికొండ మేజర్ న్యూస్: తాడికొండ నియోజకవర్గం లో ఉన్న సుమారు 70 గ్రామాలలో పదివేల మంది పైన క్రియాశీలక కార్యకర్తలు వైసిపి పార్టీకి పనిచేస్తున్నారని తాడికొండ వైసీపీ పార్టీ ఇంచార్జ్ వనమా బాల వజ్ర బాబు( డైమండ్ బాబు) అన్నారు. సోమవారం నాడు తాడికొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన గ్రామస్థాయి కమిటీల అధ్యక్షులు వారి అనుబంధ విభాగాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డైమండ్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సుమారు 70 గ్రామాలలో గ్రామ కమిటీల నియామకం పూర్తి అయినది కమిటీ అనుబంధ విభాగాలు కూడా పూర్తి అయ్యాయని, ప్రతి గ్రామంలో 26 అనుబంధ విభాగాల కింద ఉన్న క్రియాశీలక కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వటానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామని, వైసిపి పార్టీ నాది అని అనుకునే ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తించి వారికి పార్టీ గుర్తింపు కార్డుతో పాటు ఇన్సూరెన్స్ కవరేజ్ కూడా అంద చేస్తామని ఆయన అన్నారు.గ్రామాలలో ఉన్న 26 అనుబంధ కమిటీలు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ రాబోయే ఎన్నికలలో తాడికొండ నియోజకవర్గం లో వైసీపీ పార్టీ గెలుపునుకు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి క్రియాశీలకంగా పనిచేసే ఈ పదివేల మంది కార్యకర్తలను ఫిబ్రవరి 15వ తేదీ లోపు గుర్తించి వారికి ఐడి కార్డులు అందజేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 29వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

తాడికొండ మేజర్ న్యూస్: ఈనెల 29వ తేదీన మండల పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి అధికారిని కే సమతా వాణి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి,వివిధ ప్రభుత్వ అధికారులు, గ్రామస్థాయి మండల స్థాయి వివిధ పార్టీల నాయకులు అందరూ పాల్గొని మండల అభివృద్ధి కొరకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పాల్గొనాలని ఆమె కోరారు.

## డాక్టర్ పల్లికొండ రవికుమార్ కు ఉత్తమ సేవా పురస్కారాలు

తెనాలి, మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి నిర్మూలనలో విశేష సేవలు అందించిన తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు. గత పదేళ్లుగా అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సమాజ సేవలను గుర్తించి ఉత్తమ ఎన్జీవో గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రెండు అవార్డులను అందుకున్న డాక్టర్ పల్లికొండ రవికుమార్ ను తెనాలి టీబీ యూనిట్ సిబ్బంది, గుంటూరు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ఉద్యోగస్తులు ప్రసంశించారు. డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో ఉత్తమ ఉద్యోగిగా, ఉత్తమ ఎన్జీవో ప్రెసిడెంట్ గా అవార్డులు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగిగా తన వంతు కృషిచేసి క్షయ వ్యాధిగ్రస్తులకు విశిష్టమైన సేవలు అందిస్తానని, తన ట్రస్టు ద్వారా అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ ప్రశంస పత్రాలు పొందుకోవటం వలన తన బాధ్యతను పెంచిందన్నారు.



## దివ్యాంగుల అవసరాలు తీర్చడమే మా లక్ష్యం

మేడికొండూరు, మేజర్ న్యూస్ :దివ్యాంగుల అవసరాలు తీర్చడమే మా లక్ష్యమని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. సోమవారం పేరేచర్ల గ్రామంలోని ల్యాంప్ సంస్థ కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ సెంటర్ నందు ఫిరంగిపురం మేడికొండూరు మరియు పత్తిపాడు మండలాలలోని దివ్యాంగుల పిల్లలకు విద్య మరియు రవాణా ఖర్చుల నిమిత్తం అవసరమైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్పర్ల విజయభాస్కర్ మాట్లాడుతూ ల్యాంప్ సంస్థ చేస్తున్నటువంటి ఈ ఆర్థిక సహాయంతో మీ పిల్లలకు చదువు కోసం మరియు స్పీచ్ థెరపి ఫిజియోథెరపీ అవసరం గల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని పిల్లలు వారికి నచ్చిన రంగాలలో స్థిరపడే వరకు ఈ సేవా కార్యక్రమం ల్యాంప్ సంస్థ ద్వారా జరుగుతూనే ఉంటుందని భరోసా ఇచ్చారు.ల్యాంప్ సంస్థ స్పీచ్ థెరపి ఉపాధ్యాయురాలు సరళా దేవి మాట్లాడుతూ స్పీచ్ తెరపి ద్వారా మున్ముందు మీ పిల్లలలో మంచి మార్పు తీసుకొస్తానని అన్నారు.సంస్థ కోఆర్డినేటర్ షేక్ బాజీ మాట్లాడుతూ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి దివ్యాంగుల పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు జాతీయ జెండా ఆవిష్కరించిన న్యాయమూర్తి శ్రీనివాసులు



తెనాలి, మేజర్ న్యూస్ : భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెనాలి కోర్టు ప్రాంగణం లో వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 11వ అదనపు జిల్లా జడ్జి డి శ్రీనివాసులు జాతీయ జండా ఎగురావేశారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగాని గౌరవించి, రాజ్యాంగానికి అనుగుణంగా నడచు కోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎం శ్రీధర్, పి రాజశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, ఉపాధ్యక్షులు పిన్నారావు, కార్యదర్శి హరిదాసు గౌరీ శంకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివరావు, పోక్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలినేని రాఘవయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు,న్యాయస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ సి సి క్యాడట్స్ పెరేడ్ ఆకట్టుకుంది.

## ఎన్జీవోహోమ్ ఓ లో ఘనంగా గణతంత్ర వేడుకలు



గుంటూరు మేజర్ న్యూస్: స్థానిక ఎన్జీవోహోంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేపీసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా ఏర్పడిన మన రాజ్యాంగం అందించిన ఫలాలను కింది స్థాయి వరకు చేర్చే బాధ్యత మన ఉద్యోగులందరికీ ఉందని అదే మనం దేశభక్తిని చాటుతుందన్నారు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ విద్యాసాగర్ నాయకత్వంలో ప్రభుత్వం నుండి ఎన్నో ప్రయోజనాలు సాధించుకుంటున్నామని భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగుల కోరికలు నెరవేరుతాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యోగులను సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూర్ షరీఫ్ జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్ సందేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు సూరి కళ్యాణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పలు ప్రభుత్వ శాఖలో చెందిన ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జె.రమణ మూర్తికి అవార్డు



రెంటచింతల మేజర్ న్యూస్:77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ విధులను నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రెంటచింతల పరిధిలో సీఐ రైటర్గా విధులను నిర్వహిస్తున్న జె.రమణ మూర్తి ఉత్తమ సేవలకుగాను గణతంత్ర దినోత్సవ అవార్డు గ్రహీతగా ఎంపికయ్యారు.విధుల నిర్వహణలో ఆయన చూపిన కర్తవ్యనిబద్ధత, బాధ్యతాయుత సేవలు ఉన్నతాధికారుల ప్రశంసలకు పాత్రమయ్యాయి. ఈ అవార్డు సాధించడం రెంటచింతల పోలీస్ శాఖకు గర్వకారణమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఐ తో పాటు పోలీస్ సిబ్బంది రమణ మూర్తికి అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ యార్డ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**వినుకొండ మేజర్ న్యూస్** : వినుకొండ పట్టణంలో వినుకొండ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి మహాత్మాగాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళు లర్పించి, జాతీయజెండా ఎగురవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ ఆవిష్కరించారుఈ సందర్భంగా చైర్మన్ మీసాల మురళి యాదవ్ మాట్లాడుతూ, పరాయిపాలన నుండి ఎంతో మంది త్యాగధనుల పోరాటం ద్వారా భారతదేశానికి విముక్తి పొంది స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి, పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వాన్ని అందించిన రోజు 26 జనవరి 1950 తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషమని, ప్రతి పౌరుడు నా దేశం నా బాధ్యత అనే విధంగా దేశాన్ని రక్షించుకోవడం, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు, అధికారులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో గీతాంజలి విద్యార్థులకు ప్రథమ స్థానం



**వినుకొండ మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పల్నాడు జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన రిపబ్లిక్ కార్యక్రమాలలో స్థానిక గీతాంజలి విద్యార్థులు కల్చరల్ యాక్టివిటీస్ నందు గ్రూప్ డాన్స్ లో ప్రథమ స్థానం పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తేల కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమాలలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానం పొందడం చాలా సంతోషంగా ఉందని అలాగే విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతం అనేకమంది హృదయాలలో జాతీయ భావాన్ని దేశభక్తిని నింపింది అని తెలిపారు. చిన్నారులు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డును అందుకొనడం తమ పాఠశాలకు గర్వ కారణం అని తెలిపారు. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పొన్నూరు, మేజర్ న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నేతాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు వకృత్వము, వ్యాసరచన పోటీలు నిర్వహించగా డిబేట్ పోటీలలో 9వ తరగతి చదువుతున్న పోలూరి. సాయి అలేఖ్య, అన్నం. ముకుల్, వెంకటరమణ, 8వ తరగతి చదువుతున్న దాసరి.నాగ జ్యోతిక. ఈజీ రైటింగ్ పోటీలలో 9వ తరగతి చదువుతున్న వెలగా. ప్రవల్లిక, షేక్.అష్రఫ్ భాష లు గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను. లాజర్ బాబు తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు పొన్నూరు మండల తాసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మున్సిపల్ కమిషనర్ యం. రమేష్ బాబు, చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు. అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు వ్యాసరచన అనేక పోటీలలో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.